www.quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 155 | ఆదివారం, ఫిబ్రవరి 25 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8




## ధరణిపై కమిటీ వేయండి

- సరైన సూచనలను పరిగణనలోకి తీసుకోండి
- పెండింగ్ దరఖాస్తుల పరిష్కరించండి
- రాష్ట్రవ్యాప్తంగా 2.45 లక్షల పెండింగ్ కేసులు
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు
- ధరణిపై సీఎం రేవంత్ రివ్యూ సమావేశం
- ఆర్వో ఆర్ చట్టంలోనే లోపాలున్నాయి
- ముఖ్యమంత్రికి ధరణి కమిటీ నివేదిక



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** ధరణి పోర్టల్ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి వారంలోనే అన్ని మండల తహసీల్దార్ ఆఫీసుల్లో వీటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని చేయాలని, మార్చి మొదటి వారంలోనే అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. శనివారం సచివాలయంలో ధరణి కమిటీతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, చెప్పారు. ధరణి కమిటీ చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన విధి విధానాలను రూపొందించాలని రెవిన్యూ శాఖను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ధరణిలో 2.45 లక్షల పెండింగ్ కేసులున్నాయి. మొదటి విడతగా వీటిని వెంటనే పరిష్కరించేందుకు ఏమేం మార్గాలున్నాయని ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే వీటిని పరిష్కరించేందుకు అవసరమైన ఉత్తర్వులు జారీ

మిగతా 3లో...

## మేడారం మహా జాతర విజయవంతం

- నాలుగు రోజుల్లో కోటి నలభై లక్షల మంది భక్తులు
- అధికారులు కూడా ఇక్కడే ఉంటారు
- తక్కువ సమయంలో విజయవంతం చేశాం
- మీడియా సమావేశంలో మంత్రి సీతక్క



**ములుగు,(క్విక్ టుడే) :** మేడారం మహా జాతర విజయవంతమైంది. నాలుగు రోజుల్లో కోటి నలభై లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. శనివారం సాయంత్రం వరకు మరింత పెరిగే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. మేడారం జాతర ముగియనుండడంతో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. తక్కువ సమయంలోనే జాతరకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. శుక్రవారం వరకు 10వేల బస్ ట్రిప్పులు నడిచాయి. గుండె సమస్యతో వృద్ధురాలు, మరో యువతి జాతరలో మృత్యువాత పడ్డారని, మద్యం సేవించి జంపన్న వాగులో పడి ఓ వ్యక్తి మృతి చెందినట్లు వివరాలను వెల్లడించారు. చిన్నచిన్న ఘటనలు మినహా జాతర విజయవంత మైందన్నారు. అమ్మవార్ల వన ప్రవేశం కాసేపట్లో జరుగనుంది. వనప్రవేశం పూర్తయినా భక్తుల రద్దీ కొనసాగుతుందని చెప్పారు. ఆదివారం వరకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో

మిగతా 3లో...

## సెప్టెంబరు నాటికి రెండు యూనిట్లు సిద్ధం

- యాదాద్రి పవర్ ప్లాంట్ పనుల వేగవంతం
- జాప్యం మూలంగా రాష్ట్ర ఖజానాపై మోయలేని భారం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- వైటీపీఎస్ ఉన్నతాధికారులతో మంత్రులు సమీక్ష



**హైదరాబాద్(క్విక్ టుడే) :** తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో విద్యుదుత్పత్తి ప్రారంభించే దిశగా అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. వైటీపీఎస్‌లో కీలకమైన ప్రజాభిప్రాయసేకరణ కూడా పూర్తవడంతో పనులు వేగవంతం చేయాలని జెన్‌కో ఇంజనీర్లు, కాంట్రాక్టర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ లో సెప్టెంబరు నాటికి రెండు యూనిట్లు సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలో చేపట్టిన యాదాద్రి అల్ట్రా మెగా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్తు కేంద్రం' ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే వైటీపీఎస్ పనుల పురోగతిని డిప్యూటీ సీఎం భట్టి

మిగతా 3లో...

## కాంగ్రెస్ అంటేనే బంధుప్రీతి, అవినీతి

**ఛత్తీస్‌ఘడ్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం**
**ఘాటుగా విమర్శలు చేసిన ప్రధాని మోడీ**



**రాయ్‌పుర్,(క్విక్ టుడే) :** కాంగ్రెస్ అంటేనే బంధుప్రీతి, అవినీతి, బుజ్జగింపులకు కేరాఫ్ అని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశాభివృద్ధి ఆ పార్టీ అజెండాలోనే లేదని తూర్పారబట్టారు. ఆ పార్టీ విధానాల్లో మార్పు రాలేదన్నారు. విక్షిత్ భారత్, విక్షిత్ ఛత్తీస్‌గఢ్ కార్యక్రమంలో భాగంగా మోదీ రాయ్‌పుర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.34,400 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'స్వాతంత్ర్యం వచ్చాక చాలా ఏళ్లు కాంగ్రెస్ పాలించింది. ఆ పార్టీ దృష్టి ఎప్పుడూ ప్రభుత్వాలను ఏర్పాటు

మిగతా 3లో...

## ప్రమాదం ఎలా జరిగిందో అర్థం అవ్వట్లేదు

- ఆ టైంలో నా మైండ్ బ్లాంక్‌అయ్యింది
- ఎమ్మెల్యే లాస్య నందిత పీఏ, డ్రైవర్ ఆకాష్

వివరాలు 3లో

## టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) గ్రూప్ 1 రిక్రూట్‌మెంట్ 2024 దరఖాస్తు ప్రక్రియను ప్రారంభమైంది. తెలంగాణ పీఎస్‌సీ ప్రిలిమినరీ పరీక్ష 2024 మే, జూన్‌లో జరిగే అవకాశం ఉంది. టీఎస్పీఎస్సీ

మిగతా 3లో...

## అభ్యర్థుల ఎంపికపై బీజేపీ ఫోకస్

**100 మంది అభ్యర్థులతో తొలి జాబితా సిద్ధం!**

**ఫిబ్రవరి 29 విడుదల చేసేందుకు సన్నాహాలు**

కేంద్రంలో ముచ్చటగా మూడోసారి అధికార పగ్గాలు చేపట్టాలన్న లక్ష్యంతో సార్వత్రిక ఎన్నికలకు కమలనాథులు సన్నద్ధమవుతున్నారు

వివరాలు 3లో

## ప్రజాప్రతినిధుల రక్షణ ప్రభుత్వ బాధ్యత

**వీఐపీల డ్రైవర్లకు ఫిట్ నెస్ పరీక్ష నిర్వహిస్తాం - మంత్రి పొన్నం కీలక ప్రకటన**



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** చిన్న వయస్సులో ఎమ్మెల్యేగా గెలిచిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత ఊహించని రీతిలో కారు ప్రమాదానికి గురై మరణించింది. ఈ ఘటన అందరినీ దిగ్భ్రాంతి గురి చేసింది. తన తండ్రి సాయన్న మరణించిన సంవత్సరానికి ఆమె కూడా ప్రాణాలు వదలటం మరింత కలిచివేసింది. అయితే ఈ ప్రమాదానికి కారణం. డ్రైవర్ నిర్లక్ష్యంగా కారు నడపటం, అతివేగమేనని పోలీసులు

మిగతా 3లో...

# ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24 (క్విక్ టుడే) :**
నల్లగొండ పట్టణం పాత బస్తి హనుమాన్ నగర్ లో ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. పట్టణంలోని ప్రజలు అధిక సంఖ్యలో వ్రత పూజల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వెంకటేశ్వర శర్మ, కార్యక్రమం, నిర్వాహకులు తోగోటి రమేష్ చారి, దేవాలయం అధ్యక్షులు బైరగోని రాజయ్య మరియు దేవాలయ కమిటీ సభ్యులు ఊట్కూరి శ్రీనివాస్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గీత కార్మికులకు తక్షణ సాయం వెంటనే అందజేయాలి



**హైదరాబాద్, క్విక్ టుడే :** గీత కార్మికులకు తక్షణ సాయం కింద అందజేసే నిధులను వెంటనే అందజేయాలని గౌడ కంఠమ్ జాతీయ మాస పత్రిక ఎడిటర్, గౌడ హాస్టల్ డైరెక్టర్ నోముల సిద్దూగౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మంత్రుల నివాస సముదాయంలో బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గీత వృత్తిలో భాగంగా మరణించిన, గాయపడిన కార్మికుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయని మంత్రికి వివరించారు. కాగా మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించినట్లు సిద్దూగౌడ్ తెలిపారు.

# జీవో ఎంఎస్ 317 లోపాలను సవరించడంపై హర్షం





**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 24 (క్విక్ టుడే) :**
జీవో ఎంఎస్ 317 లో జరిగిన లోపాలను సవరిస్తూ మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు పై పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు డివిఎస్ ఫణి కుమార్, ప్రధాన కార్యదర్శి కాళం నారాయణ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం వారు మీడియాతో మాట్లాడారు. జీవో ఎం ఎస్ నెంబర్ 317 తేదీ 6 .12. 2021 ద్వారా కొత్త జిల్లాల ప్రకారం ఉపాధ్యాయుల విభజన జరిగింది. జీవో నెం 317తో ఉపాధ్యాయుల దంపతులకు, స్థానిక తను కోల్పోయిన ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందని అన్నారు. ఈ లోపాలను సవరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు దామోదర్ రాజనర్సింహా అధ్యక్షతన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేస్తూ జీవో ఎంఎస్ నెం 292 తేదీ 24.02 2024 ద్వారా ఉత్తర్వులు జారీ చేయడాన్ని పి ఆర్ టి యు టి ఎస్ నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షులు డీవీఎస్ ఫణికుమార్, ప్రధాన కార్యదర్శి కాళం నారాయణ రెడ్డి స్వాగతించారు. మంత్రివర్గ ఉప సంఘం వీలైనంత తొందరలో తన నివేదికను ప్రభుత్వానికి అందజేసి బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని వారు కోరారు.

# సీతారాంపురం లో ఘనంగా సమ్మక్క సారలమ్మ జాతర



**గుండాల, క్విక్ టుడే :** గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో సమ్మక్క సారమ్మ జాతర గత మూడు రోజులుగా ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి ఒట్టిపల్లి భిక్షపతి డప్పు డోలు వాయిద్యాలతో కోయ వారి నృత్యాలు, వారి ప్రదర్శనతో ఊరంతా ఊరేగింపులు జరిపి మాసానిపల్లి నుంచి, సీతారాంపురం గ్రామంలో బోనాలు, ఎర్రబోళ్ల నుండి అమ్మవారి గద్దల వరకు తీసుకు రావడంతో జాతర ప్రారంభమై శనివారం తల్లులు వన ప్రవేశం చేయడంతో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. గిరిజన సంప్రదాయాలతో ప్రజలు జరుపుకునే ఏకైక పండుగ సమ్మక్క సారలమ్మ కావడం విశేషం. ఈ జాతరలో ఎలాంటి ధూపకం వేధింపులు లేకుండా భక్తులను దోచుకోకుండా భక్తులు ఇష్టానుసారంగా జరుపుకున్నారు.

మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎమ్మార్వో, ఎంపీడీఓ ,ఎస్సై తదితరులు జాతర నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ జాతరకు ప్రతి ఒక్కరూ సహకరించడంతో విజయవంతం అయిందని తెలిపారు. ప్రతి శుక్రవారం అమ్మవారి ఆలయం వద్ద పూజలు జరుపుతామని, వివిధ గ్రామాల నుండి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకోవచ్చు అని తెలిపారు.

# ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలీలను రెగ్యులర్ చేయాలి

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 24 (క్విక్ టుడే) :** రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో ఉన్న ఎలక్ట్రిసిటీ స్టోర్ లలో పనిచేస్తున్న హమాలీలను రెగ్యులర్ చేస్తూ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ అల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ ) రాష్ట్ర గౌరవాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి కోరారు. శనివారం సిపిఎం శాసనసభ పక్ష మాజీ నాయకుడు జూలకంటి రంగారెడ్డి, ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కత్తుల యాదయ్యలతో కలిసి రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు ప్రజా భవన్ లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 220 మంది ఎలక్ట్రిసిటీ స్టోర్ కార్మికులుగా విద్యుత్ పరికరాలు ఎగుమతి దిగుమతులు చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. వ్యవసాయం పారిశ్రామిక అభివృద్ధిలో విద్యుత్తు పరికరాలను లోడింగ్ అన్లోడింగ్ నిర్వహిస్తూ ఎలాంటి ఆటంకాలు లేకుండా అత్యంత ప్రమాదకరమైన బరువైన సామాగ్రిని ప్రమాదాలకు గురవుతూ అభద్రత భావంతో జీవనం కొనసాగిస్తున్నారు. విద్యుత్ శాఖలో గత 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్న మమ్ములను గత ప్రభుత్వానికి అనేకమార్లు విజ్ఞప్తి చేశాము. ఇదే సంస్థలో ఉన్న కాంట్రాక్ట్ కార్మికులను ఆర్టిజన్ గా గుర్తించినది



అదేవిధంగా ఎలక్ట్రిసిటీ స్టోర్లలో ఎగుమతి దిగుమతులు నిర్వహిస్తున్న కార్మికులను ఆర్టిజన్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పిస్తూ రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈ వినతిపత్రం కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలి వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ ) నాయకులు శ్రీనివాస్, శంకర్, యాదగిరిరెడ్డి తదితరులు ఉన్నారు.

## నల్లగొండ పార్లమెంటు పరిధిలో

# అట్టహాసంగా సెపక్ తక్రా పోటీలు ప్రారంభం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24 (క్విక్ టుడే) :**

నల్లగొండ పట్టణంలో అట్టహాసంగా సెపక్ తక్రా పోటీలో ప్రారంభమయ్యాయి. ఎన్జీ స్టేడియంలో ఖేలో తెలంగాణ వరల్డ్ హిందూ లైన్స్ ఆధ్వర్యంలో నల్లగొండ పార్లమెంటు స్థాయి సపక్ తక్రా క్రీడలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడోత్సవాలను వరల్డ్ హిందూ లైన్స్ వ్యవస్థాపకులు, బిజెపి జాతీయ ఓబిసి సోషల్ మీడియా నెంబర్ పెరిక సురేష్ ప్రారంభించారు.. ఈ పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా పది జిల్లాల నుంచి క్రీడాకారులు వచ్చారు. 250 కి పైగా సెపక్ తక్రా క్రీడాకారులు వచ్చారు. జూనియర్ సబ్ జూనియర్ సెపక్ తక్రా క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెరిక సురేష్ మీడియాతో మాట్లాడుతూ కెలో ఇండియా, ఖేలో తెలంగాణ జీతో నల్లగొండ అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం యువతకి చదువుతోపాటు క్రీడల్లో కూడా పోటీ తత్వం పెంచాలని లక్ష్యంతోని మా రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు, వారి సూచనలపై నేడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాం. క్రికెట్ తో పాటు ఇతర ఆటలు ప్రోత్సాహానికి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఓబీసీ మోర్చా నేషనల్ ప్రెసిడెంట్ ఎంపీ రాజ్యసభ మెంబర్ పార్లమెంటరీ బోర్డు మెంబర్ డాక్టర్ కే లక్ష్మణ్ కూడా ప్రోత్సహికరం ఇచ్చారని అన్నారు. ఇన్ని టీములు పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉంది అని, క్రీడలతో పాటు మేము హెల్త్ క్యాంపులు అన్నదాన కార్యక్రమాలు ఇంకా సేవా కార్యక్రమాలు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కరుణాకర్ రెడ్డి, ఎస్ అర్ ప్రేమ్ రాజ్, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ రెడ్డీ వైఫ్ ప్రెసిడెంట్, జితేందర్ నాథ్, ఉపేంద్ర, మల్లేష్, జగన్నాతా స్వామి పాల్గొన్నారు.





# వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి యూత్ కాంగ్రెస్‌కు కేటాయించాలి

## నకరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు గుండా జలంధర్ రెడ్డి






**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24 (క్విక్ టుడే) :**
వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లేదా వైస్ చైర్మన్ పోస్టును యూత్ కాంగ్రెస్ కి కేటాయించాలని నకరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు గుండా జలంధర్ రెడ్డి డిమాండ్ చేశారు. గత కొన్ని ఏళ్లుగా నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అన్ని మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసి పీసీసీ, యూత్ కాంగ్రెస్ నాయకత్వం ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా తన వంతుగా ప్రతి కార్యక్రమం విజయవంతం చేసినట్లు నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు గుండా జలంధర్ రెడ్డి వెల్లడించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. అప్పుడు అధికారం లో ఉన్న ప్రభుత్వం సుమారు 9 అక్రమ కేసులు పెట్టి వేధించారని వివరించారు. అందులో ప్రధానంగా 2018 సంవత్సరంలో పెట్టిన కేసులో 18 రోజులు జైలులో ఉంచారని, తర్వాత కండిషన్ బెల్ పై బయటికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికీ న్యాయస్థానం చుట్టూ తిరుగుతున్నట్లు వెల్లడించారు. అసెంబ్లీ ముట్టడి, ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమం లో భాగంగా హైదరాబాద్‌లో 6 కేసులు నమోదయ్యాయని గుర్తు చేశారు. ఇవే కాకుండా పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు డిజిటల్ మెంబర్ షిప్‌లో భాగంగా నియోజకవర్గంలోనే అత్యధికంగా డిజిటల్ మెంబర్షిప్ లు చేయించానని అన్నారు. అలాగే వివిధ ఉప ఎన్నికలలో భాగంగా మునుగోడు నియోజకవర్గం, సంస్థాన్ నారాయణపురం మండలం యూత్ కాంగ్రెస్ ఇన్చార్జిగా, హుజురాబాద్, దుబ్బాకలో వివిధ మండలాలకు ఇన్చార్జిగా వ్యవహరించినట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గంలో యూత్ జోడో , బూత్ జోడో కార్యక్రమం లో భాగంగా ప్రతి గ్రామంలో కార్యక్రమాలు చెప్పట్టి పార్టీ బలోపేతానికి కృషి చేశానని తెలిపారు. రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రలో భాగంగా జడ్చర్ల నుండి పఠాన్ చెరువు వరకు పాల్గొనడం జరిగిందని వివరించారు. ప్రధానంగా నిరుద్యోగ నిరసన ,రైతు సంఘర్షణ, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల న్యాయం కోసం, యువ సంఘర్షణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశానని తెలిపారు. ఇలా చెప్పుకుంటూ పోతే పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమం విజయవంతం చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో యూత్ కాంగ్రెస్ కు తగిన గుర్తింపునిచ్చి న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము

అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

(మొదటి పేజీ తరువాయి)

## మేడారం మహా జాతర విజయవంతం

ఉంటారని వివరించారు. 4వేల మంది పారిశుధ్య సిబ్బంది విధుల్లో ఉన్నారని పేర్కొన్నారు. జాతరకు నిధులిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, క్యాబినెట్ మంత్రులకు, సహకరించిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. మూడు రోజుల్లో దాదాపు కోటి మందికి పైగా భక్తులు సమ్మక్క, సారలమ్మను దర్శించుకున్నారని అంచనా. తెలంగాణ గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మను దర్శించుకుని నిలువెత్తు బంగారంతో మొక్కులు చెల్లించుకున్నారు. చివరి రోజు దాదాపు 20 లక్షల మంది భక్తులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకోనున్నారని భావిస్తున్నారు. అడవి బిడ్డల జాతరలో అన్నీ తానై నిర్వహించిన మంత్రి సీతక్క జాతర సక్సెస్ కు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. చివరిరోజు సమ్మక్క, సారలమ్మలు వన ప్రవేశానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సమ్మక్క, సారలమ్మ గద్దెలపై కొలువుదీరడంతో శుక్రవారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే వెల్లువలా తరలివచ్చి, భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. గంటల తరబడి క్యూలో నిలబడి మరీ అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు. పసుపు, కుంకుమ, ఒడిబియ్యం, నిలువెత్తు బంగారం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. కన్నెపల్లి నుంచి సారలమ్మను తీసుకురావడంతో మేడారంలో మహాజాతర ప్రధాన ఘట్టం ఆవిష్కృతమవుతుంది. ములుగు జిల్లా మేడారానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామంలోని చిన్న ఆలయంలో ప్రతిష్టించిన సారలమ్మను జాతరలో మొదటి రోజు సాయంత్రం మేడారంలోని గద్దె వద్దకు చేరుస్తారు. మధ్యాహ్నమే కన్నెపల్లికి చేరుకున్న వడ్డెలు రెండు గంటల పాటు పూజలు చేస్తారు. కన్నెపల్లి గ్రామ ఆడపడుచులు హారతులు ఇచ్చి అమ్మవారిని మేడారానికి సాగనంపుతారు. సారలమ్మ గద్దె పైకి రాకముందే ఏటూర్‌నాగారం మండలంలోని కొండాయి నుండి గోవిందరాజులను, పూనుగొండ్ల నుంచి పగిడిద్ద రాజును అటవీ మార్గం మీదుగా కాలినడకన మేడారానికి తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్టిస్తారు. సారలమ్మ సహా వీరిని తీసుకువచ్చే ముగ్గురు వడ్డెలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. అనంతరం వారి వారి గద్దెలపై ప్రతిష్టింపజేస్తారు. రెండోరోజు సమ్మక్క తల్లి సాయంత్రం గద్దెపైకి వస్తుంది. మొదటగా గిరిజన పూజారులు మేడారం సమీపంలోని చిలుకల గుట్టకు వెళ్ళి వెదురు కర్రలు తీసుకొచ్చి గద్దెలపై పెట్టి పూజిస్తారు. ఆ తర్వాత సమ్మక్క పూజా మందిరం నుంచి పసిడి కుండలను తెచ్చి గద్దెలపై నెలకొల్పుతారు. తర్వాత మళ్ళీ చిలుకల గుట్టకు వెళ్తారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో సమ్మక్కను గద్దెపైకి తీసుకువచ్చే మహాఘట్టం మొదలవుతుంది. తల్లి రూపాన్ని చేతపట్టుకున్న మరుక్షణమే ప్రధాన వడ్డె తన్మయత్వంతో పరుగు పరుగున గుట్ట దిగుతాడు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తుపాకీతో గాల్లోకి కాల్పులు జరిపి వనదేవతకు ఆహ్వానం పలుకుతారు. సమ్మక్క రాకతో మేడారం మొత్తం శివసత్తుల పూనకాలతో హోరెత్తి ఊగిపోతుంది. దారి పొడవునా భక్తుల జన ప్రవాహం సాగుతుంది..అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడంలో భాగంగా జంతు బలులు ప్రారంభమవుతాయి. కుంకుమ భరణిని గద్దెలపైకి చేర్చిన తర్వాత మహా జాతర లాంఛనంగా ప్రారంభమవుతుంది. గద్దెలపైకి సమ్మక్క-సారమ్మ వనదేవతలు ఆసీనులైన మూడో రోజు భక్తులు పోటెత్తుతారు. ముందుగా జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించిన అమ్మవార్లను దర్శించుకుంటారు. కానుకలు చెల్లిస్తారు. వన దేవతలను ఆడపడుచులుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, చీరె, సారె, పెడతారు. ఒడిబియ్యం పోస్తారు. తలనీలాలు సమర్పించుకుంటారు. ఎత్తు బంగారం నైవేద్యాలుగా పెడతారు. మేడారం మహాజాతరలో నాలుగోరోజు సమ్మక్కను చిలుకల గుట్టకు, సారలమ్మను కన్నెపల్లికి, గోవింద రాజును కొండాయికి, పగిడిద్ద రాజును పూనుగొండ్లకు కాలనడకన తీసుకెళ్తారు. ఇలా దేవతలు వన ప్రవేశం చేయడంతో మహాజాతర ముగుస్తుంది. సాయంత్రం నాలుగు నుంచి ఆరు గంటల సమయంలో ఈ క్రతువు ముగుస్తుంది. సమ్మక్క చిలుకల గుట్టపైకి, సారలమ్మ కన్నెపెల్లికి తరలివెళ్ళిన తర్వాత భక్తులు తిరుగు పయనమవుతారు. మళ్ళీ రెండేళ్ళపాటు భక్తులు తల్లుల రాక కోసం వేచి చూస్తుంటారు.

## టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

ప్రిలిమినరీ ఎగ్జామ్ 2024 కోసం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ రిక్రూట్‌మెంట్ పరీక్ష కోసం దరఖాస్తు ప్రక్రియను కమిషన్ ప్రారంభించింది.డిప్యూటీ కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారితో సహా మొత్తం 563 ఖాళీల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ దరఖాస్తులకు అభ్యర్థులందరూ అప్లికేషన్ ఫీజు రూ.200 చెల్లించాలి. పరీక్ష ఫీజు కాకుండా రూ.120 చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగ దరఖాస్తుదారులందరికీ పరీక్ష ఫీజు మినహాయింపు ఉంటుంది. 26 ఏప్రిల్ 2022 తేదీ నోటిఫికేషన్ నంబర్ 04/2022 కోసం గతంలో దరఖాస్తు చేసిన, ఫీజు చెల్లించిన అభ్యర్థులు ఈ నోటిఫికేషన్ కోసం మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు.టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష 2024 ఎంపిక ప్రక్రియలో మూడు రౌండ్‌లు ఉంటుంది. ఇందులో ప్రీ, మెయిన్స్, డాక్యుమెంట్‌ల వెరిఫికేషన్ రౌండ్స్ ఉంటాయి. టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలో ఒక పేపర్ ఉంటుంది, దీనిలో 150 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది. ప్రతి తప్పు సమాధానానికి 1/3 మార్కు తొలగిస్తారు. ప్రిలిమినరీ పరీక్ష 2.5 గంటలు, ప్రధాన పరీక్ష పేపర్ 3 గంటల పాటు ఉంటుంది.

## ధరణిపై కమిటీ వేయండి

ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు ఎం. కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ రేమండ్ పీటర్, అడ్వకేట్ సునీల్, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ బి.మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శేషాద్రి, సీసీఎల్ఏ అధికారి లచ్చిరెడ్డి, ఉన్నతాధికారులు సమావేశంలో ఉన్నారు. 2020లో అమల్లోకి వచ్చిన ఆర్వో ఆర్ చట్టంలోనే లోపాలున్నాయని ధరణి కమిటీ ముఖ్యమంత్రికి నివేదించింది. అప్పుడు కేవలం మూడు నెలల్లో హడావుడిగా చేపట్టిన భూ సమగ్ర సర్వేతోనే కొత్త చిక్కులు వచ్చాయని చెప్పారు. ఆ రికార్డులనే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకోవటంతో భూముల సమస్యలు, భూముల రికార్డుల వివాదాలు ఎక్కువయ్యాయని అన్నారు. దీంతో లక్షలాది సమస్యలు ఉత్పన్నమయ్యాయని, కనీసం పేర్లలో చిన్న అక్షర దోషాలున్నా సరిదిద్దుకునేందుకు జిల్లా కలెక్టర్ దాకా వెళ్లాల్సి వస్తుందని వివరించారు. దాదాపు 35 మాడ్యుల్స్ ద్వారా ధరణి డేటాలో ఉన్న తప్పులను సవరించుకునేందుకు రెవిన్యూ శాఖ అవకాశం ఇచ్చిందని, కానీ ఏ మాడ్యుల్లో దేనికి దరఖాస్తు చేసుకోవాలనే అవగాహన లేకపోవటంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని కమిటీ సీఎం దృష్టికి తీసుకెళ్లింది. లక్షలాది దరఖాస్తులు ఇప్పటికే తిరస్కరణకు గురయ్యాయని, ఒక్కో తప్పును సవరించుకోవాలంటే వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉండటం రైతులకు భారంగా మారిందని తెలిపారు. అటు రిజిస్ట్రేషన్ల శాఖ, ఇటు రెవిన్యూ శాఖల మధ్య సమన్వయం లోపంతో నిషేధిత జాబితాలో ఉన్న భూముల క్రయ విక్రయాలు కూడా జరుగుతున్నాయని చర్చ జరిగింది. ధరణి డేటాను వ్యవసాయ శాఖ ప్రామాణికంగా తీసుకొని రైతు బంధు ఖాతాలో జమ చేయటంతో ఇప్పటికే కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగమైందని చర్చ జరిగింది. ఇప్పుడున్న ధరణి లోపాలను సవరించాలంటే చట్ట సవరణ చేయటం లేదా కొత్త ఆర్ వో ఆర్ చట్టం చేయటం తప్ప గత్యంతరం లేదని కమిటీ సభ్యులు ముఖ్యమంత్రికి నివేదించారు. కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకుందామని సీఎం చెప్పారు. సమస్యలను మరింత లోతుగా అధ్యయనం చేయాలని, ఎలాంటి భూవివాదాలు, కొత్త చిక్కులు లేకుండా భూముల రికార్డుల ప్రక్షాళన చేపట్టాల్సిన అవసరముందని సీఎం అన్నారు. భూముల రికార్డులపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలతో ఇప్పుడున్న లోపాలకు చెక్ పెట్టడంతో పాటు కొత్త సమస్యలు రాకుండా ఉండాలని సీఎం కమిటీ సభ్యులను అప్రమత్తం చేశారు. కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకుందామని చెప్పారు. అప్పటివరకు తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు.

## సెప్టెంబరు నాటికి రెండు యూనిట్లు సిద్ధం

విక్రమార్క నేతృత్వంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పర్యటించి పరిశీలించారు. వైటీపీఎస్‌లో ఉన్నతాధికారులతో ముగ్గురు మంత్రులు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ప్లాంటులో యూనిట్ల నిర్మాణం ఏ స్థాయిలో ఉంది? బొగ్గును తరలించడానికి రైల్వే ట్రాక్ నిర్మాణం పురోగతి, గతంలో చేసిన పనుల్లో బిల్లుల చెల్లింపులు, రానున్న కాలంలో జరగాల్సిన పనులు, నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల్లో అక్రమాలు, ఇంకా ఎంత మందికి పరిహారం ఇవ్వాల్సి ఉంది.. తదితర అంశాలపై మంత్రులు జెన్‌కో అధికారులతో సమీక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్ పవర్, రెనేవబుల్ ఎనర్జీ వైపు వెళ్తుంటే గత పాలకులు థర్మల్ పవర్ వైపు దృష్టిసారించారనీ మంత్రులు చెప్పారు. పలు కారణాలతో ఇప్పటికే జాప్యం చేయడం మూలంగా రాష్ట్ర ఖజానాపై మోయలేని భారం పడిందని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## ప్రజాప్రతినిధుల రక్షణ ప్రభుత్వ బాధ్యత

నిర్ధారించారు. కాగా లాస్య నందిత ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఇది రెండు కారు ప్రమాదం. శుక్రవారం జరిగిన ప్రమాదానికి కారణం డ్రైవర్ ఆకాశే.. అయితే నల్గొండలో జరిగిన బీఆర్ఎస్ సభ నుంచి వస్తున్నప్పుడు ఆకాష్ కారు నడిపించాడు. అప్పుడూ ఓ వాహనాన్ని తప్పించబోయి.. యాక్సిడెంట్ చేశాడు. అయితే ఈ ప్రమాదానికి ఓ వ్యక్తి మరణించినట్లు సమాచారం . అయితే వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. లాస్య నందిత మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్, ఈ క్రమంలోనే వీఐపీల దగ్గర ఉన్న డ్రైవర్లకు ఫిట్ నెస్ పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రజాప్రతినిధుల రక్షణ ప్రభుత్వ బాధ్యత అని ఆయన చెప్పుకొచ్చారు. దీంతో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో పాటు.. ప్రజాప్రతినిధుల దగ్గర ప్రస్తుతం ఉన్న డ్రైవర్లుగా పని చేస్తున్న వారికి ఫిట్ నెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.ఇదిలా ఉండగా మహాలక్ష్మి పథకం కింద కండక్టర్లు అనవసరంగా టికెట్లు కొడితే.. కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గతంలో రెగ్యులర్ గా 44లక్షల ప్రయాణాలు జరిగితే.. ఇప్పుడు 55లక్షల మందికి పైగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆటో డ్రైవర్లుగా పని చేస్తున్న వారికి రూ. 12వేల హామీ ఇచ్చామని మంత్రి పొన్నం గుర్తు చేశారు. దాన్ని ఖచ్చింగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. మరో వైపు కులగణనపై అధికారులకు శిక్షణ ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిహార్ లో 2.5 లక్షల మంది అధికారులను కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఒక్కొక్కరికి 150 ఇండ్లు అప్పజెప్పాలరని పేర్కొన్నారు. ఇక్కడ కూడా ఇళ్లను బట్టి.. అధికారులను నియమిస్తామన్నారు. నోడల్ ఆఫీసర్ గా బీసీ వెల్ఫేర్ డిపార్టుమెంటు ఉంటుందన్నారు.

## కాంగ్రెస్ అంటేనే బంధుప్రీతి, అవినీతి

చేయడంపైనే ఉండేది. దేశ భవిష్యత్తుపై ఆ పార్టీ నాయకులకు పట్టింపు లేదు. కాంగ్రెస్ ఎప్పుడూ రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే నిర్ణయాలు తీసుకుంటుంది. ఇప్పటికీ కాంగ్రెస్ దశ, దిశ మారలేదు. బంధుప్రీతి, అవినీతి, అలకలు, బుజ్జగింపులు ఇవి తప్పా వేరే విషయంపై ఆలోచించదు. కాంగ్రెస్ నేతలు వారి కుమారులు, కుమార్తెల రాజకీయ భవిష్యత్తును రూపొందించడంలో బిజీగా ఉన్నారు. పేద ప్రజల కుమారులు, కుమార్తెల గురించి వారు ఎప్పుడూ ఆలోచించరు. దేశ ప్రజలంతా మోదీ కుటుంబ సభ్యులు. అందుకే దేశ అభివృద్ధి గురించే నేను, మా పార్టీ నేతలు మాట్లాడుతుంటారు. పేదలు, యువత, మహిళా సాధికారతతోనే అభివృద్ధి చెందిన దేశాన్ని నిర్మించవచ్చు. ఛత్తీస్‌గఢ్‌లో గత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల పథకాన్ని నిలిపేసింది. మా ప్రభుత్వం ఆ పనుల్ని వేగవంతం చేసింది' అని మోదీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయ్, మంత్రులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఎంపికపై బీజేపీ ఫోకస్

### 100 మంది అభ్యర్థులతో తొలి జాబితా సిద్ధం!

### ఫిబ్రవరి 29 విడుదల చేసేందుకు సన్నాహాలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి24:** కేంద్రంలో ముచ్చటగా మూడోసారి అధికార పగ్గాలు చేపట్టాలన్న లక్ష్యంతో సార్వత్రిక ఎన్నికలకు కమలనాథులు సన్నద్ధమవుతున్నారు. ఎన్డీయే కూటమి 400 సీట్లు, సొంతంగా బీజేపీ 370 సీట్లలో విజయం సాధిస్తుందని ఆ నేతలు ధీమా వ్యక్తంచేస్తున్నారు. ఆ దిశగా సార్వత్రిక ఎన్నికలకు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం మార్చి నెలలో విడుదల చేయనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే అభ్యర్థుల ఎంపికపై బీజేపీ అగ్రనాయకత్వం ఫుల్ ఫోకస్ చేసింది. 100 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. తొలి జాబితా విడుదలకు సంబంధించి ముహూర్తం కూడా ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. వచ్చే వారం గురువారం (ఫిబ్రవరి 29)నాడు బీజేపీ కేంద్ర నాయకత్వం సార్వత్రిక ఎన్నికల బరిలో నిలిచే తమ పార్టీకి చెందిన 100 మంది అభ్యర్థుల జాబితాను విడుదల చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించిందట. ఈ జాబితాలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్లు కూడా ఉండే అవకాశమున్నట్లు సమాచారం. బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ ఫిబ్రవరి 29న సమావేశమై..అభ్యర్థుల తొలి జాబితాపై చర్చించి నిర్ణయం తీసుకోనుంది. అదే రోజు తొలి జాబితా విడుదల కానున్నట్లు తెలుస్తోంది. 543 లోక్‌సభ నియోజకవర్గాల్లో 370 స్థానాల్లో విజయం సాధించాలని, ఎన్డీయే కూటమి 400 స్థానాల్లో విజయం సాధించాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో బీజేపీ కేంద్ర నాయకత్వం వచ్చే గురువారం విడుదల చేయనున్న తొలి జాబితా రాజకీయ వర్గాల్లో ఆసక్తిరేపుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తుతం యూపీలోని వారణాసి నియోజకవర్గానికి ప్రాతినిధ్యంవహిస్తున్నారు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాని ఇక్కడి నుంచి విజయం సాధించారు. 2014లో ప్రధాని మోదీకి 3.37 లక్షల మెజార్టీ దక్కగా.. 2019 ఎన్నికల్లో అంతకు మించి 4.8 లక్షల మెజార్టీతో మోదీ విజయం సాధించారు. బీజేపీ వృద్ధనేత ఎల్కే అద్వానీ గతంలో ప్రాతినిధ్యంవహిస్తూ వచ్చిన గుజరాత్‌లోని గాంధీనగర్ నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో అమిత్ షా పోటీ చేసి గెలిచారు. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ 370 స్థానాల్లో గెలిచే లక్ష్యంతో పనిచేయాలని గత వారం పార్టీ శ్రేణులకు ప్రధాని నరేంద్ర మోదీ దిశానిర్దేశం చేశారు. రాబోయే 100 రోజులు చాలా కీలకమని స్పష్టంచేశారు. ఈ 100 రోజుల్లో ప్రతి ఓటరు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుడు, ప్రతి సామాజికవర్గానికి చెందిన వ్యక్తి దగ్గరకు వెళ్లాలని సూచించారు. ప్రతి ఒక్కరి నమ్మకాన్ని చూరగొనాలని.. ఎన్డీయే సీట్లు 400, ఒక్క బీజేపీ సీట్లు 370ని అధిగమించాలని పార్టీ జాతీయ సమ్మేళనంలో ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. అధికార భోగాలు అనుభవించేందుకు కాదు.. దేశానికి సేవ చేసేందుకే మూడోసారి ప్రధాని పీఠంపై కూర్చోవాలని ఉవ్విళ్లూరుతున్నట్లు మోదీ పేర్కొన్నారు.

# ప్రమాదం ఎలా జరిగిందో అర్థం అవ్వట్లేదు

### ఆ టైంలో నా మైండ్ బ్లాంక్‌అయ్యింది

### ఎమ్మెల్యే లాస్య నందిత పీఏ, డ్రైవర్ ఆకాష్



**హైదరాబాద్,ఫిబ్రవరి24:** కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత యాక్సిడెంట్ కేసులో ఆమె పీఏ-డ్రైవర్ ఆకాష్ పై కేసు నమోదయ్యింది. ఆకాష్ నిర్లక్ష్యపూరితంగా కారు నడపడం వల్లే లాస్య చనిపోయిందని ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఆకాష్ నుంచి పటాన్ చెరు పోలీసులు స్టేట్ మెంట్ తీసుకున్నారు. మెజిస్ట్రేట్ ముందు స్పృహలో ఉన్న ఆకాశ్ వాగ్మూలం ఇచ్చాడు. దానిలో ఏముందుంటే.. " దర్గా నుంచి హైదరాబాద్ చేరుకుని.. లాస్య కారులో ఉన్న అక్క కూతుర్ని వేరే కారులోకి ఎక్కించాం. లాస్య తినడం కోసం వెళ్తామని చెప్పడంతో హోటల్స్ వెతుక్కుంటూ వెళ్లాం. ప్రమాదం ఎలా జరిగిందో అర్థం అవ్వట్లేదు. ఆ టైంలో నా మైండ్ బ్లాంక్‌అయ్యింది." అని ఆకాష్ పేర్కొన్నారు. ఇక ప్రమాదం జరిగిన తీరును స్థానిక డీఎస్పీ మీడియాతో మాట్లాడుతూ ముందు వెళ్తున్న వాహనం ఢీకొట్టిన తర్వాత ఎమ్మెల్యే కారు కంట్రోల్ కాక ఓఆర్ఆర్ పై లెఫ్ట్ సైడ్ రెయిలింగ్ కు ఢీ కొట్టిందన్నారు. ప్రమాదం కంటే ముందే కారు ముందు భాగం పగిలి కింద పడిపోయి ఉందన్నారు. నిర్లక్ష్యంగా అతివేగంగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని వెల్లడించారు. లాస్య నందిత సోదరి నివేదిక ఫిర్యాదుతో ఆకాష్ మీద ఐపీసీ సెక్షన్ 304 ఏ కింద పటాన్ చెరు పీఎస్ లో కేసు నమోదు అయ్యింది. శుక్రవారం ఉదయం 5గంటల 15 గంటలకు ఆకాష్ తమకు ఫోన్ చేశాడని తెలిపారు. ప్రమాదం జరిగిందని.. ఇద్దరికీ దెబ్బలు తగిలాయని లోకేషన్ షేర్ చేశాడని నివేదిత ఫిర్యాదులో పేర్కొన్నారు. తీరా స్పాట్ కు వెళ్లి చూస్తే కారు నజ్జు నుజ్జు అయి కారు మాత్రమే ఉందని ఆమె తెలిపారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. సదాశివపేటలో ఓ దర్గాలో మొక్కులు చెల్లించడానికి ఎమ్మెల్యే లాస్య నందిత తన కుటుంబ సభ్యులతో వెళ్లారు. అక్కడి నుంచి తిరిగొచ్చి కుటుంబ సభ్యులను ఇంటి దగ్గర దింపిన తర్వాత టిఫిన్ కోసం సంగారెడ్డి వైపు వెళ్లారని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. ప్రమాదంలో లాస్య చనిపోగా.. ఆకాష్ కాళ్లు విరిగాయి. షామీర్ పేట వద్ద ఔటర్ రింగ్ రోడ్డు పైకి లాస్య కారు ఎంట్రీ అయినట్లు పోలీసులు గుర్తించారు. నిద్ర మత్తులోకి జారిపోవడం వల్లనే ప్రమాదం జరిగినట్లు ఆకాష్ చెప్తున్నప్పటికీ అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# కాంగ్రెస్ ఢిల్లీ గులామిని వదులుకోవాలి !



తెలంగాణలో కాంగ్రెస్ విజయం అన్నది కేవలం కెసిఆర్ వ్యతిరేకతతోనే అని కాంగ్రెస్ నేతలు ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది.అలాగే ప్రజాసంక్షేమంతో పాటు అభివృద్ధి పనులను పరుగులు పెట్టించాలి. నిర్ణయాలు త్వరితంగా తీసుకుంటూనే.. వాటి అమలును కూడా వేగవంతం చేసుకోవాలి. ఈ క్రమంలో కాంగ్రెస్ పెద్దలను అతిగా ఇక్కడ జోక్యం చేసుకోకుండా చూసుకోవాలి. గత వాసనలు వదిలించుకుంటే తప్ప ఇక్కడి రేవంత్ ప్రభుత్వం నిలదిక్కుకోలేదు. ఇక్కడి నిరుద్యోగ యువత, కళాకారులు, మేధావులు, జర్నలిస్టులు, సబ్బండ వర్గాలు తెలంగాణ ఏర్పాటుకు పోరాడారు. ఎందరో ఆత్మార్పణం చేశారు.. వారి పోరాటంతో తెలంగాణ సాకారమయ్యింది. అయితే అది తన ప్రతిభ వల్లనే అని, తను మృత్యుముఖంలోకి వెళ్లి వచ్చానని ప్రకటించుకోవడంతో పాటు, పదేళ్ల పాటు కెసిఆర్ నిరంకుశంగా పాలించారు. విర్రవీగిన పాపానికి మూల్యం చెల్లించారు. దాని ఫలితమే కరిమింగిన వెలగపండులాగా ఇప్పుడు అప్పుల కుప్పలు బయటపడ్డాయి. నాయకుల అవినీతి బయటపడుతోంది. ఈ విషయాలను గుర్తించి ఇచ్చిన హామీల అమలు కోసం చేసే కార్యక్రమంలో కాంగ్రెస్ పెద్దలను పదేపదే పాల్గొనేలా చేయడం వల్ల ప్రజల్లో విమర్శలపాలు కాకతప్పదు. కేవలం ఇక్కడి ప్రజలే తమ హీరోలుగా కార్యక్రమాలతో ముందుకు సాగాల్సి ఉంది. అదే రేవంత్ ప్రభుత్వానికి శ్రీరామరక్ష కానుంది. మల్లికార్జున ఖర్గే మొదలు, రాహుల్, సోనియా, ప్రియాంకలను పార్టీపరంగా ఢిల్లీకి వెళ్లి కలవడం వేరు..అదే పనిగా వారే ఇక్కడి కార్యక్రమాలను నిర్దేశించేలా చేసుకోవడం వల్ల ముప్పు ఉంటుందని గుర్తించాలి. గతంలో ప్రతిపనికి ఢిల్లీకి వెళ్లిన కారణంగానే కాంగ్రెస్ భ్రష్టుపుట్టి, ప్రాభవం కోల్పోయింది. గతానుభవాలను బట్టి నడుచుకోవాల్సి ఉంది. అందుకే తెలంగాణ పాలనలో వారికి దూరంగా నిర్ణయాలు జరగాలి. వారి ప్రమేయం పెరిగితే మొదటికే మోసం జరగగలదు. ఇప్పటికే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఢిల్లీ నుంచి పాలన అన్న విమర్శలు వస్తున్నాయి. రేపటి సిలిండర్, గృహజ్యోతి పథకాలను కూడా ఇక్కడి సామాన్యులతో ప్రారంభించి ఉంటే మరింతగా రేవంత్ ప్రతిభ పెరిగేది. ఎందుకంటే ఇండియా కూటమిలో లుకలుకలు ఇక్కడ ప్రభావం పడకుండా చూసుకోవాలి. అవకాశం వస్తే మింగేద్దామన్న రీతిలో బిజెపి, బిఆర్ఎస్ కాచుకుని ఉన్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికలలో తాము 400కి పైగా సీట్లు గెలుచుకుని తీరతామని బీజేపీ ప్రకటిస్తోంది. వారసత్వ రాజకీయాలను గట్టిగా వ్యతిరేకిస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఖర్గే ఉన్నా పెత్తనం సోనియా, రాహుల్‌దేనని తెలిసిందే. ఇప్పటికే కూటమి నుంచి నితీశ్ వైదొలిగారు. నీరసపడిన కాంగ్రెస్ ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నది. యూపిలోని అమేథీని ఇప్పటికే కోల్పోగా, రాయబరేలిలో కూడా విజయం కష్టమే. కాంగ్రెస్ ముక్త రాజకీయాలను మోడీ బలంగా తీసుకుని వెళుతున్నారు. కాంగ్రెస్ రాబోయే సార్వత్రక ఎన్నికలలో కనీసం 50కి పైగా సీట్లనైనా కైవసం చేసుకోగలదా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. 2014 లోక్‌సభ ఎన్నికలను తీసుకుంటే.. కేవలం 44 సీట్లు మాత్రమే కాంగ్రెస్‌కు దక్కాయి. కాంగ్రెస్ స్వతంత్ర భారత సార్వత్రక ఎన్నికల్లో ఇంత తక్కువ సీట్లను మాత్రమే గెలుచుకోవడం అదే మొదటిసారి. 2019 సార్వత్రక ఎన్నికల్లో కూడాకాంగ్రెస్ పరిస్థితి మెరుగు పడలేదు. 2014లో కంటే కేవలం 8 సీట్లు మాత్రమే అదనంగా గెలుచుకోగలిగింది.. కేరళ, తమిళనాడులో అధికార పార్టీలతో పొత్తు పెట్టుకుని పోటీ చేయడం వల్లే 2019లో 52 సీట్లను కాంగ్రెస్ గెలుచుకోగలిగింది. 2024 సార్వత్రక ఎన్నికలలో సైతం కేరళ, బహుశా తెలంగాణ మినహా మరే రాష్ట్రంలోనైనా కాంగ్రెస్ గెలుచుకోగల సీట్ల సంఖ్య రెండంకెలలో ఉండటమనేది కష్టమని ఒపీనియన్ పోల్స్ దాదాపుగా అన్నీ ఘోషిస్తున్నాయి. 2014లోనూ, 2019లోనూ కేంద్రంలో బీజేపీ అధికారానికి రావడానికి కాంగ్రెస్ స్వయంకృత రాజకీయాలే కారణం. ఈ నిజాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు త్వరగా గుర్తించాలి. ఇక్కడ కాంగ్రెస్ ముసుగు ఉన్నా ప్రజలు మాత్రం కేవలం కెసిఆర్, బిజెపి వ్యతిరేకతతో గెలిపించారని తెలుసుకోవాలి. అలా తెలుసుకుని తమ రాజకీయాలన్నీ ఉద్యమ పోరాటాల చుట్టూ సాగించాలి. అప్పుడే తెలంగాణలో మెరుగైన ఫలితాలు వస్తాయి. ఎందుకంటే ఇప్పటికే బిజెపి బిఆర్ఎస్ వ్యతిరేక ప్రచారాన్ని ముమ్మరం చేసింది. బిఆర్ఎస్ ఒక్కసీటు గెల్చినా దేశానికి లాభం లేదని వాదిస్తోంది. బిఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్లేనని వాదిస్తోంది. కవితకు సిబిఐ సమన్లు పంపడం ద్వారా బిఆర్ఎస్‌తో ఎలాంటి పొత్తు లేదని చెబుతోంది. కర్నాటక పరిస్థితులు వేరు. తెలంగాణ ప్రజలు వేరు. తెలంగాణలో ప్రజలు సెంటిమెంట్‌కు విలువనిస్తారు. అది చేజారకుండా చూసుకోవాల్సిన బాధ్యత సిఎం రేవంత్ రెడ్డికి, ఆయనతో పాటు అధికారం పంచుకున్న బృందానికి ఉంది. ఉద్యమకారులు, అమరుల కుటుంబాలు, పోరాటయోధులను ఆలంబనగా చేసుకుని వారి కార్యక్రమాలు సాగాలి. మేధావుల సూచనలు,సలహాలు తీసుకోవాలి. గృహజ్యోతి, సిలిండర్ పథకాలకు కూడా వీరినే హీరోలుగా తీసుకుని అమలు చేయాలి. అంతేగానీ ప్రియాంక రాకవల్ల మైలేజీ వస్తుందని అనుకుంటే పొరపాటే. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని వాటిని సత్వరంగా పరిష్కరించే క్రమంలో సొంతంగా నిర్ణయాలు ఉండాలి. అదేపనిగా ఢిల్లీ యాత్రలను మానుకోవాలి. అవసరమైతే లోపాయకారిగా హాట్‌లైన్‌లో మాట్లాడుకోవాలి. అప్పుడే రేవంత్‌పై ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది. కెసిఆర్ చేసిన తప్పులను చేయకుండా ముందుకు సాగాలి. అన్ని వర్గాలకు తాము అండగా ఉన్నామని చెప్పడం వేరు..ఆచరించి చూపడం వేరు. రైతుబంధు, కాళేశ్వరం,గొర్రెల పథకంలో దుబారాను, అవినీతిని బయటపెట్టి నిలదీయగలిగితే ప్రజలు హర్షిస్తారు. అదేపనిగా విమర్శలతో కాలం గడిపితే కూడా ప్రజలు ఆదరించారు. ఈ జాగ్రత్తలు తీసుకుని ముందుకు సాగితేనే రేవంత్ రెడ్డి సమర్థమైన సిఎంగా రాణిస్తారు.

# కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరి బాధ్యతల స్వీకరణ

## - స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు

## - జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా : నూతన కలెక్టర్ మను చౌదరి





**సిద్దిపేట, ఫిబ్రవరి 24 :**

సిద్దిపేట జిల్లా నూతన కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. నూతన కలెక్టర్ కుటుంబ సమేతంగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకోగా జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరిమా అగ్రవాల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రెహమాన్ లు స్వాగతం పలికారు. జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు సిబ్బంది కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ముఖ్య పథకాలకు ప్రాధాన్యతనిస్తూ పరిపాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లడమే జిల్లా కలెక్టర్ గా తన ప్రధానమైన లక్ష్యమని తెలిపారు. జిల్లా అధికారులందరిని కలుపుకొని అందరి సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ప్రజావాణి దరఖాస్తులను పూర్తిగా పరిశీలించి వాటి త్వరగా పరిష్కరించుటకు సంబంధిత జిల్లా అధికారులతో ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు.

ప్రభుత్వ పాఠశాలలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు, అన్ని మౌలిక వసతులు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సరైన మోటివేషన్ ఇప్పించి కార్పొరేట్ స్థాయికి మించి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటుకు చేసి భూకబ్జాలు జరగకుండా చర్యలు తీసుకుంటానని, అబ్దుల్ కలాం చెప్పినట్టు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి కృషి చేస్తే యువత విజయాలను సాధిస్తారన్నారు.

### అల్లా దయతో ప్రజలందరూ

# సుఖ సంతోషాలతో ఉండాలి

**- ఎమ్మెల్యే హరీశ్ రావు**

**- జిల్లా ప్రజలకు షబ్బే - బరాత్ పర్వదిన శుభాకాంక్షలు**



**సిద్దిపేట, ఫిబ్రవరి 24**

అల్లా దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే హరీశ్ రావు కోరారు. సిద్దిపేట జిల్లా ప్రజలకు షబ్బే - బరాత్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరిమణిలకు హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం సోదరి సోదరులంతా రెండు రోజుల ఉపవాస దీక్షలు చేయడంతో పాటు రాత్రంతా జాగారం చేసి ప్రత్యేకంగా నమాజులు, ఖురాన్ చదువుతారన్నారు. అల్లా దయతో ప్రజలందరూ సంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తున్ననని చెప్పారు.

# సిసి రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు

## - టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి



**హుస్నాబాద్ ఫిబ్రవరి 24:**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజవర్గం పందిళ్ళ గ్రామంలో నియోజకవర్గ ఎమ్మెల్యే బీసీ, సంక్షేమ శాఖ రవాణా శాఖ, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ పందిళ్ళ గ్రామ అభివృద్ధి కోసం ఎన్ఆర్ ఈజీ ఎస్, వర్కు కింద 20 లక్షల వరకు పందిళ్ళ గ్రామానికి నిధులు మంజూరు చేశారు,ఇందులో భాగంగా పందిళ్ళ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం కొరకు భూమి పూజ చేసి పని ప్రారంభించారు టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, అనంతరం వారు మాట్లాడుతూ మాట ఇచ్చిన ప్రకారం మంత్రి పొన్నం ప్రభాకర్ పందిళ్ళ గ్రామానికి 20 లక్షల రూపాయలు కేటాయించినందుకు చాలా సంతోషకరమని అన్నారు, అలాగే ఇంక నియోజకవర్గానికి మరెన్నో సేవలు చేయాలని కోరారు,అలాగే పందిళ్ళ గ్రామ ప్రజలు ఇచ్చిన మాట ప్రకారం మంత్రి పున్నం ప్రభాకర్ మా పందిళ్ళ గ్రామానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తారి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, పందిళ్ళ ఎంపిటిసి జయ లక్ష్మి, చిగురుమామిడి మండల ప్రెసిడెంట్ కంది తిరుపతిరెడ్డి,సింగల్ విండో వైస్ చైర్మన్ ఎగ్గిడి ఐలయ్య, మున్సిపల్ కౌన్సిలర్ వల్లపు రాజు, సింగిల్ విండో డైరెక్టర్ కవ్య వెంకటస్వామి, తిరుపతి నాయక్,మాదాటి వెంకటరెడ్డి, కుమారస్వామి, భాస్కర్ రెడ్డి, వెల్దండి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ తోడేటి రమేష్, మడప జైపాల్ రెడ్డి, మామిడి రాజు, కర్ర రవీందర్ రెడ్డి , పాల్గొన్నారు

### కలెక్టర్ ను కలిసిన

# జగ్గు మల్లారెడ్డి

**- విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వినతి**



**సిద్దిపేట, ఫిబ్రవరి 24**

సిద్దిపేట జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మిక్కిలినేని మనుచౌదరి ని శనివారం జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షులు జగ్గు మల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యారంగం లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే పాఠశాల సమస్యలపై చర్చించి పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రస్మా ప్రతినిధులు భగవాన్ రెడ్డి, రమేశ్ , సికిందర్, సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్ ప్రవేశ దరఖాస్తుల

# గడవు పొడగింపు

## - ప్రిన్సిపల్ సుప్రియ





**దుబ్బాక, ఫిబ్రవరి 24,**

ఆదర్శ మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తు గడవు పొడిగించినట్లు లచ్చపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రియ తెలియజేశారు.శనివారం ఆమె మాట్లాడుతూ 2024-25లో 6వ తరగతి ప్రవేశాల తో పాటు 7 నుండి 10 తరగతుల లోని మిగిలిపోయిన సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.వచ్చే నేల మూడవ తేది వరకు దరఖాస్తు గడువు పొడిగించినట్లు,ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రవేశ పరీక్షకు ఓసి విద్యార్థులకు 200 రూపాయలు మరియు ఎస్సీ ,ఎస్టీ, బిసి ,ఇబిసి,దివ్యాంగుల విద్యార్థులకు రూ 125 ఫీజు చెల్లించాలని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి విద్యార్థులు హాల్ టికెట్లు వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలియజేశారు. ఆరో తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 7న ఉదయం10 గం.నుండి 12 గం.వరకు మరియు 7 నుండి 10 తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 7న మధ్యాహ్నం 2 గం.నుండి 4 గం.వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

### సైబర్ నేరగాళ్ల పట్ల

# జాగ్రత్తగా ఉండాలి

## - దుబ్బాక మెజిస్ట్రేట్ తరుణి




**దుబ్బాక, ఫిబ్రవరి 24 :** ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, బాల్యవివాహాలు చేయవద్దని దుబ్బాక మేజిస్ట్రేట్ వి. తరుణి అన్నారు. శనివారం దుబ్బాక పట్టణంలోని నీలకంఠ భజన మండలి భవన్ లో విద్యార్థులకు, ప్రజలకు, యువకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి విద్యార్థికి న్యాయ సహాయానికి సంబంధించిన అవగాహన ఉండాలని తెలిపారు. ఇటీవల సైబర్ నేను కాదు ఎక్కువయ్యారని వారు చెప్పే మాటలు విని మోసపోవద్దని అన్నారు. బాలికలకు వివాహ వయసు వచ్చిన తర్వాతనే పెళ్లి చేయాలని అన్నారు. యుక్త వయసులో వివాహాలు చేస్తే బాలిక నానా ఇబ్బందులు పడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎస్సై గంగరాజు, పోలీస్ సిబ్బంది రాంజీ, రాణి తోపాటు విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



### విద్యుత్ షాక్ తో

# సెంట్రింగ్ కూలి మృతి

**సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 24 :** సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపంలోని టి హెచ్ ఆర్ నగర్ లో ఓ బిల్డింగు పై సెంట్రింగ్ వర్క్ చేస్తుండగా చేతిలో ఉన్న ఇనుప పైపు విద్యుత్ వైరుకు తగలడంతో ప్రమాదవశాత్తు బీహార్ రాష్ట్రానికి చెందిన కూలీ శ్యామ్ రామ్ 21 మృతి చెందిన సంఘటన శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతిచెందిన కూలి ఉదయం పనికి వచ్చి బిల్డింగు పైకి ఎక్కి సగం వరకు సెంట్రింగ్ డబ్బాలను తొలగించిన తర్వాత మరోపక్క వెళ్లి తొలగిస్తుండగా చేతిలో ఉన్న ఇనప రాడ్ జారీ పక్కనే ఉన్న విద్యుత్ వైర్ కు తగలడంతో పైనుండి క్రింద పడడంతో తలకు తీవ్రమైన గాయం కావడంతో ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

# మీకు కూడా గోర్లు కొరికే అలవాటు ఉందా

**చాలామందికి ఉండే బాడ్ హ్యాబిట్స్ లో గోర్లు కొడకడం కూడా ఒకటి. కొంతమంది ఒత్తిడిగా ఫీల్ అయినప్పుడు మరికొందరు అనవసరంగా గోర్లు కొరుకుతూ ఉంటారు. నిజానికి గోర్లు కొరకడం అన్నది నిజంగా ఒక చెడ్డ అలవాటు అని చెప్పవచ్చు. ఇలా గోర్లు కొరకడం అన్నది ఆరోగ్యపరంగానే కాకుండా ఆధ్యాత్మికంగా కూడా మంచిది కాదు. కొందరు టైం పాస్ కోసం కూడా గోర్లు కొరుకుతూ ఉంటారు. అది చెడ్డ అలవాటు అని తెలిసి కూడా చాలామంది మానుకోరు. ఒకవేళ మీకు కూడా గోర్లు కొరకే అలవాటు ఉంటే వెంటనే మానుకోండి. మరి గోర్లు కొరకడం వల్ల ఎటువంటి సమస్యలు వస్తాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం..**



గోరు కొరకడం వల్ల దంతాలు పగిలిపోవచ్చు. పళ్ల మీద ఉండే రూట్ తొలగిపోతుంది. దంతాల నష్టానికి కూడా దారి తీస్తుంది. దంతాలు దెబ్బతినడమే కాకుండా గోళ్లలో ఉండే బ్యాక్టీరియా నోటిలోకి చేరిపోతుంది. అవి శుభ్రంగా కనిపించనప్పటికీ కంటికి కనిపించని కోలి, సాల్మొనెల్లా వంటి ప్రమాదకరమైన బ్యాక్టీరియా ఉంటుంది. ఇవి రోగాల్ని వ్యాప్తి చేస్తాయి. గోళ్ళు కొరికినప్పుడు ఈ బ్యాక్టీరియా వేళ్ళ నుంచి నోట్లోకి వెళ్ళి పేగులకు వ్యాపిస్తుంది. ఇది తీవ్రమైన జీర్ణాశయాంతర ఇన్ఫెక్షన్లకు దారి తీస్తుంది. గోరు కొరికేవారికి బ్రక్సిజమ అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. అంటే నిద్రలో పళ్ళు కొరికే అలవాటు వస్తుంది. దీని వల్ల తలనొప్పి, ముఖం నొప్పి, చిగుళ్ళు వాపు, దంతాలు సున్నితత్వం, దంతాలు విరిగిపోవడం కూడా జరుగుతుంది. ఇవే కాదు నిద్రలో పళ్ళు కొరికే సమస్య వల్ల నిద్రకి ఆటంకం ఏర్పడుతుంది. దీని వల్ల ఇతర అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. అదే పనిగా గోళ్ళు కొరుక్కునే వ్యక్తులు

పరోచినియా బారిన పడతారు. ఇది చేతి వేళ్ళపై ఇన్ఫెక్షన్, ఎరుపు, వాపు, చీముకు కారణమవుతుంది. శస్త్ర చికిత్స ద్వారా గోరు తీసేయాల్సిన పరిస్థితి వస్తుంది. పిల్లలు, యుక్త వయసు వాళ్ళు గోరు కొరకడానికి ఎక్కువగా అవకాశం ఉంటుంది. కొందరు గోర్లు పెరగకుండా ఉండడం కోసం అలా కొరుకుతూ ఉంటాము అని చెబుతూ ఉంటారు. అయితే అలా ఆలోచించేవారు గోర్లను కొరకడానికి బదులుగా నెయిల్ కట్టర్ సహాయంతో గోర్లను కత్తిరించుకోవడం మంచిది.

## కాఫీ/టీ తాగిన వెంటనే నీళ్లు తాగుతున్నారా?

**కాఫీ, టీలు శరీరానికి శక్తినిచ్చి, మనస్సును రిలాక్స్‌గా ఉంచడంలో సహాయపడతాయి. ఇలాంటి కాఫీ, టీలు తాగుతూ చాలా మంది తప్పు చేస్తుంటారు. అంటే కాఫీ లేదా టీ తాగిన తర్వాత నీళ్లు తాగడం. ఈ రకమైన అలవాటు మీ ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని మీకు తెలుసా? కాఫీ, టీలు తాగిన వెంటనే నీళ్లు తాగితే ఎలాంటి సమస్యలు ఎదురవుతాయో కింద చూద్దాం.**





1. కడుపు సమస్యలు.. టీ లేదా కాఫీ తాగిన తర్వాత చల్లని నీరు తాగడం వల్ల పొట్టలో రకరకాల సమస్యలు వస్తాయి. అలాగే కాఫీ, టీలు తాగిన వెంటనే నీళ్లు తాగితే కడుపునొప్పి, అసిడిటీ, మలబద్ధకం, జీర్ణ సమస్యలు వస్తాయి.
2. దంతాలకు హానికరం.. పళ్లపై మరకలు పడకుండా ఉండేందుకు కాఫీ, టీ తాగిన తర్వాత నీళ్లు తాగుతామని చాలా మంది కారణం చెబుతుంటారు. కానీ నిజానికి వేడివేడి కాఫీ, టీ, చల్లటి నీళ్లు తాగడం వల్ల పళ్లలో రకరకాల సమస్యలు వస్తాయి. ఎందుకంటే చల్లని పానీయం తర్వాత వేడి పానీయం తాగడం వల్ల నోటిలోని నరాలకు మరియు దంతాల పై పొరకు సమస్యలు వస్తాయి.
3. ముక్కు నుండి రక్తం,,, కొంతమందికి కాఫీ లేదా టీ తాగిన తర్వాత ముక్కు నుండి రక్తం కారుతుంది. ముక్కు నుండి రక్తం రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. ఇలా ముక్కు నుంచి రక్తం కారుతున్నట్లయితే వెంటనే కాఫీ, టీలు తాగి నీళ్లు తాగే అలవాటు మానేయండి.
4. జలుబు మరియు దగ్గు... మంచి వేడి కాఫీ లేదా టీ తాగిన వెంటనే చల్లని నీరు తాగడం వల్ల జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. అదనంగా, ఈ అలవాటు గొంతులో అడ్డంకిని కలిగిస్తుంది మరియు బొంగురుపోయే సమస్యను కూడా కలిగిస్తుంది. కాబట్టి కాఫీ, టీ తాగిన తర్వాత నీళ్లు తాగకండి.

నిరాకరణ: పైన ఇవ్వబడిన సమాచారం ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న ఊహలు మరియు సమాచారంపై ఆధారపడి ఉంటుంది మరియు విశ్వసనీయతకు హామీ లేదు. తెలుగు బోల్డ్ స్కై కథనానికి సంబంధించిన సమాచారాన్ని ధృవీకరించలేదు. మరియు మా ఏకైక ఉద్దేశం సమాచారాన్ని అందించడమే. దానిని ఇలా తీసుకోవాలి సమాచారం మాత్రమే. ఏదైనా సమాచారం లేదా ఊహను సాధన చేయడానికి లేదా అమలు చేయడానికి ముందు. , దయచేసి సంబంధిత నిపుణులను సంప్రదించండి.

## కీళ్ల నొప్పులు తగ్గాలంటే పరగడుపున నెయ్యితో అలా చేయాల్సిందే?

నెయ్యి వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం అందరికీ తెలిసిందే. చాలామంది అనేక రకాల వంటకాల తయారీలో, అలాగే అనేక స్వీట్లు తయారీలో కూడా నెయ్యిని ఉపయోగిస్తూ ఉంటారు. వేడి వేడి అన్నం ముద్ద పప్పు, ఆవకాయలో కొంచెం నెయ్యి వేసుకుని తింటే ఆ టేస్టే వేరు అని చెప్పవచ్చు. అలాగే నెయ్యి తరచుగా మన డైట్‌లో చేర్చుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. వైద్యులు కూడా మన డైట్ లో నెయ్యిని చేర్చుకోమని చెబుతూ ఉంటారు. నెయ్యి యాంటీ ఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉంటుంది. ఆయుర్వేదం ప్రకారం నెయ్యి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీర కొవ్వుని తగ్గిస్తుంది. ఎముకలు, కీళ్లని బలపరుస్తుంది. రక్తాన్నిశుద్ధి చేస్తుంది. శరీర కణజాలాలు ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది. కీళ్ల నొప్పులు ఉన్నవారికి కూడా నెయ్యి ఎంతో బాగా ఉపయోగపడుతుంది అంటున్నారు వైద్యులు. అదేలాగో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నెయ్యిని కొద్ది మొత్తంలో తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. బరువు తగ్గేందుకు కూడా నెయ్యి సహాయపడుతుంది. ఇది మాత్రమే కాదు అనేక ప్రయోజనాలు అందిస్తుంది. నెయ్యిలో బ్యూట్రిక్ యాసిడ్ ఉంటుంది. విరేచనాలు వంటి జీర్ణ వ్యవస్థకి సంబంధించిన వివిధ వ్యాధుల్ని నివారించడంలో చక్కగా పని చేస్తుంది. వర్షాకాలంలో పొట్ట, జీర్ణక్రియకి సమస్యలు ఎక్కువగా తెస్తుంది. ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటితో కలిపి నెయ్యి తీసుకుంటే జీర్ణ సమస్యలు పరిష్కారం అవుతాయి. పేగు గోడల్ని శుభ్రం చేస్తుంది. కడుపు నొప్పి, ఉబ్బరం, మలబద్ధకం సమస్యలని నివారిస్తుంది. ఉదయాన్నే ఒక టీ సూపన నెయ్యి తీసుకుంటే శరీరం నుంచి టాక్సిన్స్, కొవ్వుని బయటకి పంపిస్తుంది. బరువు నియంత్రణకు సహాయపడే గుణాలు, అమైనో ఆమ్లాలు నెయ్యిలో ఉన్నాయి. ఇవి మిమ్మల్ని ఎక్కువ సేపు నిండుగా ఉండేలా చేస్తాయి. శరీరమంతా రక్త ప్రసరణ వేగవంతంగా జరిగేలా చేస్తుంది. గోరువెచ్చని నీరు, ఒక టీ స్పూన్ నెయ్యి కళ్ళకి మేలు చేస్తుంది. కంప్యూటర్లు, ఫోన్లు, టెలివిజన్ అధికంగా చూడటం వల్ల కలిగే ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి దృష్టి సంబంధిత సమస్యలు నయం చేయడంలో సహాయపడతాయి. అదేవిధంగా ఆర్థరైటిస్ సమస్య ఉన్న వాళ్ళు వర్షాకాలంలో ఎక్కువగా ఇబ్బందులు పడతారు. అటువంటి వాళ్ళు ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కాల్షియం లోపం ఉన్న స్త్రీలు ప్రతి రోజూ ఉదయం అల్పాహారానికి ముందు నెయ్యి తీసుకుంటే ఆ లోపం నుంచి బయట పడవచ్చు.



### శరీరంలో యూరిక్ యాసిడ్ సమస్య ఎక్కువగా ఉంటే

## వెంటనే ఇవి ట్రై చేయండి..!

**యూరిక్ యాసిడ్ శరీరంలో విషపూరితమైన పదార్థం. శరీరంలో ఇది పెరిగినప్పుడు కీళ్లలో నొప్పి, వాపు, కీళ్లనొప్పులు మొదలైన సమస్యలు మొదలవుతాయి. అంతే కాదు యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు కాలేయం సరిగా పనిచేయదు. మనం తినేవి కూడా శరీరంలో యూరిక్ యాసిడ్‌ని పెంచుతాయి. తగ్గిస్తాయి. అందువల్ల మీరు మీ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. యూరిక్ యాసిడ్ స్థాయిని సాధారణంగా ఉంచే వాటిని తినండి. కాబట్టి యూరిక్ యాసిడ్ పరిమాణం పెరిగినప్పుడు ఏమి తినాలి..? ఏమి నివారించాలో ఇప్పుడు తెలుసుకుందాం.**



**అరటిపండు...** శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు కొందరు కీళ్ల నొప్పులతో బాధపడవచ్చు. ఇటువంటి పరిస్థితిలో మీరు మీ ఆహారంలో అరటిపండుని చేర్చవచ్చు. ఈ పసుపు పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో యూరిక్ యాసిడ్ మొత్తాన్ని తగ్గిస్తుంది. అరటిపండ్లు తినడం వల్ల మీ జీర్ణక్రియ కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

**ఆపిల్...** ఆపిల్ ఫైబర్ గొప్ప మూలం. ఇది యూరిక్ యాసిడ్ తగ్గించడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా యాపిల్‌లో ఉండే మాలిక్ యాసిడ్ యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. శరీరంలో పెరిగిన యూరిక్ యాసిడ్ ను సహజసిద్ధంగా తగ్గించుకోవాలంటే ఖచ్చితంగా మీ ఆహారంలో యాపిల్ ను చేర్చుకోండి.

**కాఫీ...**అధిక యూరిక్ యాసిడ్ స్థాయిలను సాధారణీకరించడానికి మీరు కాఫీ తాగవచ్చు. ఇది యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. మీరు అధిక యూరిక్ యాసిడ్‌తో బాధపడుతున్నట్లయితే, మీ ఆహారంలో పరిమిత పరిమాణంలో కాఫీని చేర్చండి.

**నిమ్మరసం...** యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో నిమ్మరసం బాగా ప్రాచుర్యం పొందింది. యూరిక్ యాసిడ్ పెరగడం వల్ల మీరు కీళ్ల నొప్పులతో బాధపడుతుంటే నిమ్మరసం మీకు ఆరోగ్యకరమైన ఎంపిక.

**యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు వీటిని తినకండి...** యూరిక్ యాసిడ్ పరిమాణం ఎక్కువగా ఉంటే రెడ్ మీట్, ఆర్గాన్ మీట్, సీ-ఫుడ్స్ మొదలైన వాటిని తినడం మానుకోండి. పప్పులో ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది మీ శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షిస్తుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగితే పప్పులు తినకుండా ఉండాలి. యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు తీపి పదార్థాలు తినకుండా ఉండాలి. శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగిపోతే అధిక రక్తపోటు, కీళ్ల నొప్పులు, కూర్చోవడంలో ఇబ్బంది, శరీరంలో వాపు వంటి సమస్యలు ఉంటాయి. అలాగే, కొన్నిసార్లు కిడ్నీ సమస్యలు, గుండెపోటు వంటి ప్రమాదకరమైన వ్యాధులు తలెత్తుతాయి. యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతున్నట్లయితే వీలైనంత త్వరగా వైద్యుడిని సంప్రదించాలి.

## బాడీ స్ప్రే ఎక్కువగా వాడుతున్నారా...

# అయితే ప్రమాదమే






ఈ మధ్యకాలంలో చిన్న పెద్ద అని తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా బాడీ స్ప్రే ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా చెమట వాసన రాకుండా ఉండడానికి ఉదయం లేచినప్పటి నుంచి ఎక్కువగా బాడీ స్ప్రేలను ఉపయోగిస్తూ ఉంటారు..మార్కెట్లోకి వచ్చిన కొత్త బ్రాండ్లను సైతం ఉపయోగిస్తూ ఉంటారు.. సువాసన మాట అలా ఉంచితే దీనివల్ల అనారోగ్య సమస్యలు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు సైతం హెచ్చరిస్తున్నారు. వీటి గురించి పూర్తి వివరాలు ఇప్పుడు మనం తెలుసుకుందాం. డెయోడ్రెంట్స్ ఎక్కువగా అండర్ ఆర్మాలలో కొట్టుకోవడం ఎక్కువగా జరుగుతోందట ఆడవారిలో ఇది వృక్షోజాలకి చాలా దగ్గర ప్రాంతము కాబట్టి ఆ స్ప్రే బ్రెస్ట్ టిష్యుల పైన తీవ్రమైన ప్రభావం చూపుతోందట ఈ రకంగా బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే అవకాశం కూడా ఎక్కువ శాతం ఉందని నిపుణులు తెలుపుతున్నారు. ముఖ్యంగా ఫర్ఫ్యూమ్‌ని తయారు చేసేటప్పుడు రకరకాల కెమికల్స్ ని ఇందులో ఉపయోగిస్తూ ఉంటారు.వీటిని తయారీలో ట్రైక్లోసన్ అని పెస్టిసైడ్ కూడా ఉపయోగిం చడం జరుగుతుందట. అందువల్ల దీనిని ఎక్కువగా



ఉపయోగిస్తే చర్మానికి చాలా మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్ప్రేలో పలు రకాల పదార్థాలు ఉంటాయి ఇవి చిన్న పిల్లలు వాడితే త్వరగా రజస్వల అయ్యే అవకాశం కూడా ఉంటుందట.. గర్భిణీ స్త్రీలు పెర్ఫ్యూమ్ బాటిల్ పైన ఎక్కువ మక్కువ చూపకూడదు.. దీనివల్ల లోపల బిడ్డకు కూడా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంటుంది. స్ప్రే లో ఎక్కువగా ఎథనాలు అనే పదార్థం ఉంటుంది. ఇది చర్మాన్ని పొడిగా మారేలా చేస్తుందట. మార్కెట్లో దొరుకుతున్న ఫర్ఫ్యూమ్లలో ఎక్కువగా అల్యూమినియం వంటి వాటిని ఉపయోగిస్తున్నారట ఈ కారణం చేత మతిమరుపు వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుందని కొన్ని అధ్యయనాలలో నిపుణులు తెలియజేసినట్లు సమాచారం. ఎక్కువగా స్ప్రే వాడడం వల్ల తలనొప్పి కూడా వస్తుందట.

# మరణానంతరమూ జీవనం...

## అవయవాల్లో ఏవి దానం చేయవచ్చు... ఎంత మందికి ప్రాణం పోయొచ్చు?



తోటి వారి ప్రాణం నిలబెట్టడమన్నది ఓ గొప్ప కార్యం. రోగి ప్రాణాల్ని కాపాడే వైద్యుడిని సాక్షాత్తూ శ్రీమన్నారాయణుడితో పోల్చింది అందుకే. వైద్యుడనే కాదు ఏ విద్య తెలియని సామాన్యుడు సైతం మానవత్వంతో మరణం అంచుల్లో ఉన్నవారికి మరో జీవితం ప్రసాదించొచ్చు. అంతటి అద్భుత అవకాశం కేవలం అవయవదానంతోనే సాధ్యం. ఇంతటి విశిష్టత కలిగిన అవయవదానం విషయమై సమాచారాన్ని తెలియజేసే ప్రయత్నమే ఇది.

అవయవ మార్పిడి ఎందుకు చేయాలి?

అవయవాలు కణాలు, కణజాలంతో నిర్మితమై ఉంటాయి. ప్రతీ అవయవం ప్రత్యేకమైన పనులు నిర్వహిస్తూ ఉంటుంది. అవి అవసరానికంటే పది రెట్లు అధిక సామర్థ్యంతో ఉంటాయి. ఉదాహరణకు 20 ఏళ్ల వయసున్న వ్యక్తి గుండె... శరీరానికి అవసరమైన దానికంటే పది రెట్లు అధికంగా రక్తాన్ని పంప్ చేస్తుంటుంది. ఈ మిగులు (అదనపు) సామర్థ్యం ఏదైతే ఉందో అది వయసు పెరుగుతున్న కొద్దీ తగ్గుతూ పోతుంది. ఇలా తగ్గే వాటిలో గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు కీలకమైనవి.

ఇతర అవయవాల కంటే కూడా వయసు పైబడుతున్న కొద్దీ వీటి సామర్థ్యం క్షీణిస్తూ వెళుతుంది. అంటే మిగిలిన శరీరం ఆరోగ్యంగానే ఉంటుంది. కానీ వీటి సామర్థ్యం పడిపోతుంది. ఇలా పూర్తిగా క్షీణించిపోయిన అవయవాన్ని మార్చడం ద్వారా ఆ వ్యక్తి జీవిత కాలం పెంచొచ్చు. వయసు రీత్యానే కాకుండా ఒక్కోసారి కొన్ని రకాల వ్యాధులు, సమస్యల కారణంగా ఏదైనా అవయవం దెబ్బతినే పరిస్థితి రావచ్చు.అయితే, కొన్ని రకాల చికిత్సలతో అవయవ మార్పిడి చేయకుండా తాత్కాలికంగా పని మందగించిన అవయవాన్ని పనిచేయించొచ్చు.

ఉదాహరణకు మూత్ర పిండాల పనితీరు దెబ్బతింటే అందుకు డయాలసిస్ చికిత్స ఒకటి. కానీ, డయాలసిస్ చికిత్సతో మిగిలిన శరీరంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. డయాలసిస్ చేయించుకునే వారికి కార్డియో వాస్క్యులర్ (గుండె జబ్బులు) వ్యాధుల ముప్పు అధికంగా ఉంటుంది. ఎందుకంటే డయాలసిస్ ప్రక్రియ రక్తంలో యాంటీ ఆక్సిడెంట్లను తగ్గించేస్తుంది. మన శరీరంలో హానికారకాలపై పోరాడేందుకు యాంటీ ఆక్సిడెంట్లు ఎంతో కీలకం. అందుకే చాలా కేసుల్లో అవయవాల పనితీరు క్షీణించిపోతే ఉన్న మార్గం అవయవమార్పిడి ఒక్కటే. అంటే ఆరోగ్యవంతుడైన వ్యక్తి నుంచి అవయవాన్ని స్వీకరించి అవసరం ఉన్న వారికి అమర్చడం. దీన్నే ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ గా పేర్కొంటారు. జీవించి ఉన్న లేదా చనిపోయిన వ్యక్తి అవయవ దాత అయి ఉండొచ్చు. వీరిని డోనర్ గా చెబుతారు. తీసుకునే వారిని రిసీపెంట్ అంటారు.


ఎవరు దానం చేయవచ్చు...?

కేన్సర్, హెచ్ ఐవీ వ్యాధి బాధితులు, రక్తంలో లేదా శరీర కణజాలంలో వ్యాధికారక బ్యాక్టీరియా ఉన్న వారు, ఇన్ఫెక్షన్ కు గురైన వారు, గుండె, మూత్రపిండాల వ్యాధులున్న వారు మినహా ఆరోగ్యవంతులైన అందరూ అవయవాలను దానం చేయవచ్చు. జీవించి ఉండీ దానం చేసే అవయవాలు ఉన్నాయి. కేవలం మరణానంతరం దానం చేసేవీ ఉన్నాయి.

మూత్ర పిండాలు లి ఊపిరితిత్తులు లి గుండె లి కళ్లు లి కాలేయం లి పాంక్రియాస్ లి కార్నియాలి చిన్నపేగు లి చర్మ కణజాలం లి ఎముక కణజాలం లి గుండె కవాటాలు లి నరాలు లి ఇయర్ డ్రమ్స్ వంటివి దానం చేయచ్చు.

కేన్సర్ పేషెంట్లు సైతం అవయవదానం చేయవచ్చు కానీ, కేన్సర్ ఏ రకం, వైద్య కండిషన్ ఏంటన్న దానిపై ఆధారపడి ఉంటుంది. కేన్సర్ బాధిత దాత నుంచి అవయవం స్వీకరించిన వారికి కేన్సర్ వచ్చే అవకాశాలు ఉంటాయి. ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేసిన రోగులకు వారి శరీరం కొత్త అవయవాన్ని తిరస్కరించకుండా ఉండేందుకు గాను రోగ నిరోధక వ్యవస్థను అణచి ఉంచే (శరీరంలోకి కొత్తగా ఏదైనా చొరబడినప్పుడు అది అవయవం కానీయండి లేదా బ్యాక్టీరియా, వైరస్ కానీయండి దానిపై ఫైట్ చేసి మనల్ని కాపాడడమే రోగ నిరోధక వ్యవస్థ విధి) మందులను ఇస్తారు.

దీంతో దాత నుంచి సేకరించిన అవయవంలో ఏవైనా కేన్సర్ కణాలుంటే రోగ నిరోధక వ్యవస్థ వాటిపై పోరాడలేదు. దీంతో కేన్సర్ కణాల విస్తరణ రిస్క్ ఉంటుంది. కనుక కేన్సర్ రోగుల నుంచి అవయవదానానికి మొగ్గు చూపరు. అలాగే, అనారోగ్యం అన్నది ఏదో ఒక అవయవానికి సంబంధించినదై, మరోదానిపై దాని ప్రభావం లేకపోతే దానానికి ఇబ్బంది లేదు. ఏ విధమైన అనారోగ్యం, వ్యాధి, ఇన్ఫెక్షన్ అవయవదానానికి అడ్డంకా, కాదా? అన్నది



వైద్యులు నిర్ణయిస్తారు. ఒక వ్యక్తి మరణం తర్వాతే దానం అంశం వస్తుంది. కనుక చనిపోక ముందు ఆ వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, వ్యాధుల సమాచారం ఆధారంగా తగిన పరీక్షల తర్వాత అవయవాలు దానానికి అర్హమైనవా, కావా? అన్నది వైద్యులు నిర్ధారిస్తారు.

జీవించి ఉన్న వారు తమ రెండు కిడ్నీల్లో ఒకటి దానం చేయవచ్చు. అలాగే, కొంత పాంక్రియాస్ (క్లోమం), ఊపిరితిత్తుల్లో కొంత భాగం, కాలేయంలో కొంత భాగం, చిన్న పేగులో కొంత భాగాన్ని దానంగా ఇవ్వొచ్చు. మిగిలినవి మరణానంతరమే. జీవించి ఉండీ అవయవాలను దానం చేయాలంటే స్వీకరించేవారు తల్లిదండ్రులు, పిల్లలు, సోదరుడు లేదా సోదరి, తాత, బామ్మలు లేదా మనవళ్లు, మనవరాళ్లు అయి ఉండాలి. కొన్నింటికి చట్టం అనుమతించడం లేదు. కొన్ని సందర్భాల్లో స్నేహితుల నుంచి దానం స్వీకరించొచ్చు.

ఎనిమిది మందికి ప్రాణం

ఎనిమిది అవయవాలతో ఎనిమిది మందికి ప్రాణం పోయవచ్చు. కాలేయం (1), ఊపిరితిత్తులు (2), మూత్రపిండాలు (2), గుండె (1), పాంక్రియాస్(1), చిన్న పేగు(1). వీటితోపాటు చర్మం, కార్నియా, ఎముక కణాలం, గుండె కవాటాలు, రక్త నాళాలను దానం ఇవ్వడం వల్ల అవి అవసరమైన బాధితులు మెరుగ్గా జీవించే అవకాశం కల్పించొచ్చు.

ఆస్పత్రుల్లో పేర్ల నమోదు...

అవయవదానం స్వీకరించే వారి పేర్లతో దాదాపు అన్ని ఆస్పత్రులు డేటా బేస్ నిర్వహిస్తున్నాయి. అవయవదానానికి సమ్మతించిన వారు దానానికి హామీనిస్తూ ఆస్పత్రులు, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే జీవన్ దాన్ సంస్థలో పేర్లను నమోదు చేసుకోవాలి. ఇలా హామీనిచ్చిన విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయాలి. ఎందుకంటే మరణానంతరం వారు ఆ దానానికి సమ్మతించాల్సి ఉంటుంది కనుక. అలాగే, మొత్తం శరీరాన్ని వైద్య పరీక్షల కోసం దానం చేయడానికి అంగీకరిస్తే మరణానంతరం ఆ ప్రక్రియను పూర్తి చేసేందుకు గాను ముందే ఓ వ్యక్తిని నియమించుకోవాల్సి ఉంటుంది.


చట్టప్రకారం...



అవయవదానం సర్జరీలు నిర్వహించే అన్ని ఆస్పత్రులూ చట్టపరమై నిబంధనలను అనుసరించాలి. ట్రాన్స్ ప్లాంట్ రెగ్యులేటరీ బాడీ పర్యవేక్షిస్తుంటుంది. మన దేశంలో కుటుంబ సభ్యుల ఆమోదమే అవయవదానానికి కీలకం అవుతుంది. అంటే కుటుంబ సభ్యుల సమ్మతి లేకుండా దానానికి అవకాశం లేదు. బ్రెయిన్ డెత్ పేషెంట్ల తాలూకూ తల్లిదండ్రులు, జీవిత భాగస్వామి ఆమోదం అవసరమవుతుంది.

అవయవదానం సురక్షితమేనా?

దాతల్లో హెచ్ఐవీ, హెపటైటిస్, కేన్సర్, ఇన్ఫెక్షన్ కారకాలు ఉన్నాయా, లేవా అన్నది వైద్యులు నిర్ధారించిన తర్వాతే అవయవదానం చేయాలా, వద్దా అన్నది తేలుస్తారు. దానానికి ముందుకు వచ్చిన వారికి వైద్య సమస్యలు ఉంటే వాటినీ పరీక్షిస్తారు. బ్లడ్ గ్రూప్, రోగ నిరోధక వ్యవస్థ స్థితి, స్వీకర్తతో సరిపోలుతుందీ, లేనిదీ తదితర అన్ని అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటారు. పిల్లలు సైతం అవయవదానం చేయవచ్చు. బ్రెయిన్ డెత్ అయిన పిల్లల అవయవాలను వాటి అవసరం ఉన్న చిన్నారులకు మార్పిడి చేసే చికిత్సలు కూడా జరుగుతున్నాయి. కాకపోతే తమకంటే చిన్నగా ఉన్న అవయవాలే వారికి సరిపోతాయి.




బ్రెయిన్ డెత్

మెదడు పనిచేయకుండా ఆగిపోయే స్థితిని బ్రెయిన్ డెత్ గా పేర్కొంటారు. గాయం కారణంగా మెదడు దెబ్బతిని అది పనిచేయకుండా పోతే, ఆ వ్యక్తి ఆపై ఎక్కువ రోజులు జీవించి ఉండడం అసాధ్యం. అయితే, కృత్రిమ వ్యవస్థల సాయంతో శరీరంలోని ఇతర అవయవాల పనితీరును కొనసానగించొచ్చు. ఇలా అవయవాలను దానం చేసే వరకు కృత్రిమ వ్యవస్థల సాయంతో వాటి పనితీరు కొనసాగించొచ్చు. బ్రెయిన్ డెత్ తర్వాత గుండె, కాలేయం, కిడ్నీలు, పేగులు, ఊపిరితిత్తులు, పాంక్రియాస్ ను దానం చేయవచ్చు. కార్నియా, గుండె కవాటాలు, చర్మం, ఎముకలను సహజ మరణం పొందిన వారి నుంచే స్వీకరిస్తారు.

కార్డియాక్ డెత్ (గుండె ఉన్నట్టుండి పనిచేయకుండా పోవడం) కారణంతో మరణించిన వారి అవయవాలు మరొకరికి దానం చేసేందుకు అన్ని వేళలా పనికిరావు. ఎందుకంటే గుండె పనిచేయకుండా ఆగిపోవడం, శ్వాస ప్రక్రియ నిలిచిపోవడం వల్ల ప్రాణం పోతుంది. దీంతో శరీర భాగాలకు రక్త ప్రసరణ, ఆక్సిజన్ ఆగిపోతుంది. కనుక కార్డియాక్ డెత్ అయిన తర్వాత నిమిషాల వ్యవధిలోనే శరీర అవయవాలు దెబ్బతినడం మొదలవుతుంది. కనుక నిమిషాల వ్యవధిలోనే అవయవ సమీకరణ చేయాల్సి ఉంటుంది.

అటువంటి సందర్భాల్లోనే వారి అవయవాలు పనికొస్తాయి. చాలా తక్కువ కేసుల్లోనే ఇది సాధ్యమవుతుంది. ఆస్పత్రిలోనే కార్డియాక్ డెత్ జరిగితే, లేదా ఆస్పత్రి సమీపంలోనే ఉంటేనే సాధ్యపడుతుంది. పైగా ఇంత సత్వరం సమీకరించిన కీలక అవయవాలకు తగిన మ్యాచ్ అయ్యే స్వీకర్తను గుర్తించడం, అవయవ మార్పిడి చేయడం ఇదంతా సమయంపై ఆధారపడి ఉంటుంది. అయితే, గుండె ఆగిపోవడం వల్ల మరణించిన వారి శరీర కణజాలాలను 12 నుంచి 24 గంటల్లోపు దానం చేయవచ్చు.

కానీ బ్రెయిన్ డెత్ లో మెదడుకు ఎలక్ట్రికల్ యాక్టివిటీ, రక్త సరఫరా నిలిచిపోతుంది. కానీ, శరరంలో ఇతర అవయవాలకు ఇబ్బంది కలగకుండా వెంటిలేటర్, ఇతర పరికరాల సాయంతో పనిచేయించొచ్చు. కనుక బ్రెయిన్ డెత్ కు గురైన వారి అవయవాలు దానానికి ఎక్కువగా ఉపయోగపడతాయి. బ్రెయిన్ డెత్ అయినప్పటికీ శరీర అవయవాలు పనిచేస్తుంటాయి కనుక తగినంత సమయం లభిస్తుంది. దాంతో ఆ అవయవాలకు సరిపోలే మ్యాచింగ్ ను గుర్తించడం, అవయవాలు సేకరించి, వాటిని మార్పిడి చేయడానికి అన్ని ఏర్పాట్లూ చేయడానికి సమయం ఉంటుంది.



సమాచారం ఇలా... మరణం లేదా బ్రెయిన్ డెత్... ఆస్పత్రిలో ఈ తరహా కేసులు నమోదైనప్పుడు ఆ సమాచారం ఆర్గాన్ ప్రొక్యూర్ మెంట్ విభాగాలకు వెంటనే వెళ్లిపోతుంది. అప్పుడు ఆ వివరాల ఆధారంగా సంబంధిత వ్యక్తి అవయవదానానికి అంగీకరించి ఉన్నారా లేదా చెక్ చేస్తారు. సంబంధిత వ్యక్తి కుటుంబ సభ్యులను సంప్రదించి అవయవ సేకరణకు ఆమోదం తీసుకోవడం, వారిని ఒప్పించడం వంటివి జరుగుతాయి. అంగీకారం లభిస్తే ఆ తర్వాత వేగంగా ఏర్పాటు చేస్తారు. ఎంత సమయం పాటు దాత శరీరం నుంచి గుండెను బయటకు తీసిన తర్వాత దాని జీవిత కాలం కేవలం సగటున నాలుగు గంటలు. ఊపిరితిత్తులు కూడా అంతే. మూత్రపిండాలకైతే 30 గంటల్లోపే మార్పిడి చేసేయాలి. లివర్, పాంక్రియాస్ కు అయితే సేకరించిన దగ్గర్నుంచి 12 గంటల్లోపు మరొకరిలో ఏర్పాటు చేసేయాలి. అందరిలోనూ, అన్ని సమయాల్లోనూ ఇంతే సమయం అని చెప్పలేం. కొన్ని సందర్భాల్లో ఇంత కంటే తక్కువ సమయం పాటే ఆ అవయవాల పనితీరు మారకుండా ఉంటుంది. అందుకే దాత నుంచి అవయవాన్ని తీసిన వెంటనే ఎంత త్వరగా వీలైతే అంత త్వరితంగా దాన్ని స్వీకర్త శరీరంలో అమర్చాలి. అమర్చిన శరీరాన్ని స్వీకర్త శరీరం నిజానికి అంగీకరించదు. రోగ నిరోధక వ్యవస్థ దాన్ని తిరస్కరించి దాడి చేస్తుంది. అందుకే దాన్ని బ్లాక్ చేసేందుకు మందులు ఇస్తారు. కొన్ని మందులైతే జీవిత కాలం పాటు వాడాలి. అవయవాన్ని దాత నుంచి తీసుకుని అమర్చేలోపు కొంత దెబ్బతినడం జరిగితే అది స్వీకర్త శరీరంలో రికవరీ అయ్యేందుకు కొంత సమయం తీసుకుంటుంది. మూత్రపిండాన్ని దాత నుంచి తీసుకుని ఎవరికైతే ప్రవేశపెడతామో వారిలో అది 9 ఏళ్ల పాటు పనిచేస్తుంది. జీవించి ఉన్న వారు ఊపిరితిత్తుల నుంచి కొంత భాగాన్ని దానం చేయవచ్చు కానీ అది తిరిగి మళ్లీ ఏర్పడదు. పాంక్రియాస్ లో కొంత భాగం దానం చేసినప్పటికీ దాతలో మిగిలి ఉండే పాంక్రియాస్ చక్కగానే పనిచేస్తుంది. అలాగే, పేగుల్లోనూ కొంత భాగం దానం చేయడం వల్ల పనితీరుకు విఘాతం కలగదు. కాలేయంలో కొంత భాగాన్ని నిక్షేపంలా దానంగా ఇవ్వొచ్చు. అలా ఇచ్చినది తిరిగి నిర్మితమవుతుంది. తిరిగి కణాల వృద్ధి జరిగి, కణజాలం నిర్మితమయ్యే అవకాశం ఉన్న ఏకైక అవయవం కాలేయమే. కార్నియా అన్నది కంటిపై ఉండే పారదర్శక పొర. కంటి ప్రాథమిక దృష్టిలో భాగం ఇది. ప్రమాదం కారణంగా లేదా ఇన్ఫెక్షన్, వ్యాధి కారణంగా కంటి చూపు పోయిన వారికి కార్నియాను రీప్లేస్ చేయమడం వల్ల కంటి చూపు తిరిగి వస్తుంది. కాలిన గాయాల బాధితులకు చర్మం మార్పిడి చేయాల్సి వస్తుంది. గుండె బైపాస్ సర్జరీ చేయించుకునే వారికి దాతల నరాలను ఉపయోగిస్తుంటారు. రక్తం, రక్తంలో ప్లేట్ లెట్స్, మూల కణాలు దానంగా ఇవ్వతగినవే. సాధారణగా ఆస్పత్రుల్లో మరణించిన సందర్భాల్లో ఎక్కువగా అవయవదానానికి వీలవుతుంది. వైద్యుల పర్యవేక్షణలో ఉంటారు కనుక. బ్రెయిన్ డెడ్ అయిన కేసుల్లో ఈ చాన్సెస్ మరింత ఎక్కువ. మన దేశంలో ఉన్న రికార్డుల ప్రకారం ఏడాదిన్నర వయసున్న బేబీ, 83 ఏళ్ల వయసున్న మహిళ (అతి తక్కువ, అతి పెద్ద వయసులో) అవయవదానం చేయడం జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు అవయవదానానికి గాను జీవన్ దాన్ ట్రస్ట్ వద్ద నమోదు చేసుకున్న వారి సంఖ్య 2017 నవంబర్ 26 నాటికి 10,557 మంది. నాగార్జున, ఫరాఖాన్, సమంత, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియాంకా చోప్రా, మాజీ డీజీపీ అనురాగ్ శర్మ, పుల్లెల గోపీచంద్ తదితర ప్రముఖులు అవయవదానానికి ముందుకు వచ్చినవారే. మరణం తర్వాత జీవించి ఉండే అవకాశం కేవలం అవయవదానంతోనే సాధ్యం!





# టీమిండియాకు ఓపెన్ వార్నింగ్ ఇచ్చిన ఇంగ్లండ్




తొలి టెస్టులో దాదాపుగా ఓడిపోయే గేమ్‌ను గెలిచిన బ్రిటీష్ జట్టు.. రెండో టెస్టుకు ముందు భారత జట్టుకు ఓపెన్ వార్నింగ్ విసిరింది. వాస్తవానికి ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఫిబ్రవరి 2 నుంచి విశాఖపట్నంలో భారత్-ఇంగ్లండ్ మధ్య రెండో మ్యాచ్ జరగనుంది. ఇక్కడి పిచ్ హైదరాబాద్ కంటే ఎక్కువ మలుపులు చూడగలదని అభిప్రాయపడ్డారు. దీనిపై ఇంగ్లండ్ టీమ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ కీలక ప్రకటన చేశాడు.ఇంగ్లండ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ ఇప్పుడు రెండో టెస్టు మ్యాచ్ పిచ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. విశాఖపట్నంలోని మైదానం సాధారణంగా భారీ స్కోర్‌లకు ప్రసిద్ధి చెందింది. అయితే, గత కొంతకాలంగా ఇక్కడ కూడా స్పిన్నర్ల ఆధిపత్యం ఉంది. పరిస్థితులు పూర్తిగా స్పిన్నర్లకు అనుకూలిస్తే, బౌలింగ్ విభాగంలో స్పిన్నర్లందరితో కలిసి వెళ్లేందుకు తమ జట్టు వెనుకంజ వేయదని మెకల్లమ్ చెప్పుకొచ్చాడు. ఇటువంటి పరిస్థితిలో, షోయబ్ బషీర్ రెండవ టెస్ట్ మ్యాచ్‌లో అరంగేట్రం చేసే అవకాశం పొందవచ్చు.మెకల్లమ్ ఈ ప్రకటనతో ఇంగ్లండ్ జట్టు ఎటువంటి ఫాస్ట్ బౌలర్ లేకుండానే రెండవ టెస్ట్‌లో ప్రవేశించగలదని భావించవచ్చు. అంతకుముందు హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో ఒక్క ఫాస్ట్ బౌలర్‌తో బ్రిటీష్ జట్టు అడుగుపెట్టింది.ఇంగ్లండ్ టెస్ట్ టీమ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ మాట్లాడుతూ, "మొదటి టెస్టులో చూసినట్లుగా సిరీస్ పురోగతిలో వికెట్లు తిరుగుతూ ఉంటే, అప్పుడు మేం స్పిన్నర్లందరితో ఆడటానికి వెనుకాడం. బషీర్ అబుదాబిలో మాతో ఉంటాడు. నేను శిబిరంలో ఉన్నాను. అతను తన నైపుణ్యాలతో మమ్మల్ని ఆకట్టుకున్నాడు. అతను సులభంగా సమూహంలో భాగమయ్యాడు. అతని చిన్న వయస్సు, తక్కువ ఫస్ట్-క్లాస్ అనుభవం ఉన్నప్పటికీ, అతనిలో ఉత్సాహానికి ఎలాంటి లోటు లేని ఆటగాడు" అంటూ తెలిపాడు.కెప్టెన్ బెన్ స్టోక్స్ అనుభవం లేని బౌలర్లను అద్భుతంగా ఉపయోగించాడని మెకల్లమ్ ప్రశంసించాడు. టామ్ హార్ట్లీని తొలి ఇన్నింగ్స్‌లో భారత బ్యాట్స్‌మెన్స్ స్వేచ్ఛగా ఆడి, పరుగులు సాధించారు. అయితే అతను రెండో ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు పడగొట్టి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. మెకల్లమ్ మాట్లాడుతూ, అతనికి ఫస్ట్ క్లాస్ అనుభవం అంతగా లేదని, బహుశా అతను ఎంపిక పరంగా కొంచెం బలహీనంగా ఉన్నాడని చెప్పాడు. కానీ, ఊహించని షాక్ ఇచ్చాడని తెలిపాడు. "కెప్టెన్ వాళ్లను అద్భుతంగా ఉపయోగించుకున్నాడు. అతను స్పష్టంగా మాకు టెస్ట్ మ్యాచ్ గెలిచి చూపించాడు. ఇది అద్భుతమైన కెప్టెన్సీకి ఒక ఉదాహరణ. ఇది హార్ట్లీకి మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరికీ పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామనే సందేశం ఇస్తున్నాం. మైదానంలో స్వేచ్ఛగా ఆడండి" అంటూ కోచ్ ప్రకటించాడు.

# జడేజా ప్లేస్ కోసం ముగ్గురి మధ్య పోటీ



విశాఖ వేదికగా ఫిబ్రవరి 2నుంచి భారత్ ఇంగ్లాడ్ మధ్య రెండో టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌కు ముందు టీమిండియా భారీ షాక్ తగిలింది.జట్టు నుంచి జడేజా, కేఎల్ రాహుల్ దూరమయ్యారు. అయితే, ఇక్కడ రవీంద్ర జడేజా స్థానంలో ముగ్గురు ఆటగాళ్ల మధ్య ప్రత్యక్ష పోటీ నెలకొంది. ఈ ముగ్గురు కూడా స్పిన్నర్లే కావడం విశేషం. దీంతో ఆ అవకాశం ఎవరికి దక్కుతుందనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది. ఇంగ్లండ్‌తో రెండో టెస్టు మ్యాచ్‌కు టీమిండియా సిద్ధమైంది. విశాఖపట్నం వేదికగా జరిగే ఈ మ్యాచ్‌కు భారత స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా దూరమయ్యాడు. అతను మొదటి టెస్ట్ మ్యాచ్ సందర్భంగా స్నాయువు గాయంతో బాధపడ్డాడు. ఇప్పుడు తదుపరి చికిత్స కోసం %బీజా%కి వెళ్లాడు. అందుకే జడేజా స్థానంలో రెండో టెస్టు మ్యాచ్‌లో ఎవరు ఆడతారనే విషయంపై ఆసక్తి నెలకొంది. అయితే, ఇక్కడ రవీంద్ర జడేజా స్థానంలో ముగ్గురు ఆటగాళ్ల మధ్య ప్రత్యక్ష పోటీ నెలకొంది. ఈ ముగ్గురు కూడా స్పిన్నర్లే కావడం విశేషం. దీంతో ఆ అవకాశం ఎవరికి దక్కుతుందనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది. ఆ ముగ్గురు ఆటగాళ్లు ఎవరు? టీమిండియా తరపున 8 టెస్టు మ్యాచ్‌లు ఆడిన కుల్దీప్ యాదవ్ మొత్తం 34 వికెట్లు పడగొట్టాడు. కాగా, అతను 9 ఇన్నింగ్స్‌లు ఆడి 94 పరుగులు మాత్రమే చేశాడు. ఇక్కడ పర్ఫెక్ట్ స్పిన్నర్‌ను రంగంలోకి దించాలనుకుంటే, కుల్దీప్ యాదవ్ మొదటి ఎంపికగా మారనున్నాడు.రవీంద్ర జడేజా స్థానంలో ఆల్ రౌండర్‌గా వాషింగ్టన్ సుందర్ ఎంపికయ్యాడు. సుందర్ ఇప్పటివరకు టీమిండియా తరపున 4 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. అతను 6 వికెట్లు, 96 పరుగులు చేశాడు. అంటే జడ్డూ స్థానంలో మరో ఆల్ రౌండర్ ను రంగంలోకి దింపితే సుందర్ కు అవకాశం దక్కుతుంది.ఉత్తరప్రదేశ్‌కు చెందిన సౌరభ్ కుమార్ ఒకసారి టీమ్ ఇండియాలో కనిపించాడు. కానీ, అతనికి అరంగేట్రం చేసే అవకాశం రాలేదు. ఇప్పుడు మళ్లీ లెఫ్టార్మ్ స్పిన్-ఆల్ రౌండర్‌కు భారత జట్టులో అవకాశం లభించింది. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో సౌరభ్ 68 మ్యాచ్‌ల్లో 2061 పరుగులు చేశాడు. 290 వికెట్లు కూడా తీశాడు. అందుకే ఇంగ్లండ్‌తో జరిగే రెండో టెస్టులో సౌరభ్ కుమార్‌కు అవకాశం వచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదు.భారత టెస్టు జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభమన్ గిల్, యశస్వి జైస్వాల్, శ్రేయాస్ అయ్యర్, కేఎస్ భరత్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, జస్ప్రీత్ బుమ్రా , సర్ఫరాజ్ ఖాన్, వాషింగ్టన్ సుందర్, సౌరభ్ కుమార్, అవేష్ ఖాన్.

# నిలకడగా మయాంక్ అగర్వాల్ ఆరోగ్యం



టీమిండియా క్రికెటర్, కర్ణాటక కెప్టెన్ మయాంక్ అగర్వాల్ తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. మంగళవారం మధ్యాహ్నం విమానంలో తన ముందు ఉన్న ద్రవ పదార్థాన్ని మంచి నీళ్లు అనుకుని తాగడంతో.. నోటి, గొంతులో మంటతో ఇబ్బందిపడ్డాడు. దీంతో అతడిని హుటాహుటిన అగర్తలలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. మయాంక్‌కు ఎలాంటి ప్రమాదం లేదని, ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. మయాంక్ నేడు ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అవుతారని తెలుస్తోంది.మయాంక్ అగర్వాల్ జనవరి 26-29 మధ్య అగర్తలలో త్రిపురతో జరిగిన మ్యాచ్‌లో ఆడాడు. ఆ మ్యాచ్ రెండు ఇన్నింగ్స్‌లలో మయాంక్ 51, 17 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో కర్ణాటక 29 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ తర్వాత మయాంక్ ఢిల్లీకి విమానంలో బయలుదేరాడు. సీటు ముందున్న పౌచ్‌లోని బాటిల్‌లో ఉన్న ద్రవాన్ని మంచి నీళ్లుగా భావించి తాగాడు. కొద్దిసేపటికే అతడు తీవ్ర అస్వస్థకు గురయ్యాడు. గొంతు వాపు, బొబ్బలతో ఇబ్బందిపడ్డాడు. మెడికల్ ఎమర్జెన్సీతో విమానం వెనక్కి రాగా.. హుటాహుటిన అతడిని అగర్తలలో ఆస్పత్రిలో చేర్చారు. చికిత్స అనంతరం అతడు కోలుకున్నాడు. రంజీ ట్రోఫీలో భాగంగా మయాంక్ అగర్వాల్ సారథ్యంలోని కర్ణాటక జట్టు ఫిబ్రవరి 2వ తేదీన తన తదుపరి మ్యాచ్ ఆడాల్సి ఉంది. సూరత్‌లో రైల్వేస్‌తో ఈ మ్యాచ్ జరగనుంది. మయాంక్ ఈ మ్యాచ్‌లో ఆడగలడా? లేదా? అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు. మయాంక్ గత కొంతకాలంగా భారత జట్టులో ఆడలేదు. 5 ఫిబ్రవరి 2020న హామిల్టన్ వన్డేలో న్యూజిలాండ్‌పై చివరి మ్యాచ్ ఆడాడు. ఇప్పటివరకు భారత జట్టు తరపున 21 టెస్టులు, 5 వన్డేలు ఆడాడు. 4 సెంచరీల సహాయంతో టెస్టులో 1488 పరుగులు చేయగా.. వన్డేల్లో 86 పరుగులు చేశాడు.

# యాంకర్‌పై శిఖర్ ధావన్ ఫన్నీ కామెంట్

శిఖర్ ధావన్ ప్రస్తుతం చాలా కాలంగా టీమిండియాలో భాగం కావడంలేదు. అయితే ఈ డ్యాషింగ్ ప్లేయర్ ఐపీఎల్‌లో మాత్ర తన సత్తా చాటుతూనే ఉన్నాడు. తన క్రీడలతో పాటు, శిఖర్ ధావన్ తన వ్యక్తిగత జీవితంలో వార్తల్లోకి వస్తున్నాడు. ఇప్పుడు శిఖర్ ధావన్ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ఓ డైలాగ్‌తో ప్రస్తుతం సోషల్ మీడియాలో నిలిచాడు. ఈ మాటతో ఆ యాంకర్‌తో సహా అందరూ ఆశ్చర్యపోయారు. కాగా, ఈ పోడ్‌కాస్ట్‌లో, శిఖర్ ధావన్ తన వ్యక్తిగత జీవితం, భార్య, కొడుకు గురించి బహిరంగంగా మాట్లాడాడు.

అలాగే, ఈ పోడ్‌కాస్ట్‌లో, శిఖర్ ధావన్ యాంకర్ కరిష్మా మెహతాతో 'లా ఆఫ్ అట్రాక్షన్'పై మాట్లాడాడు. అయితే, ఈ సమయంలో, భారత క్రికెటర్ ఫన్నీ స్టైల్ కనిపించింది. 'లా ఆఫ్ అట్రాక్షన్' విషయానికి వస్తే.. తనకు చాలా నమ్మకం ఉందని శిఖర్ ధావన్ చెప్పుకొచ్చాడు. తాను కూడా ఈ సిద్ధాంతాన్ని నమ్ముతానని, వాస్తవానికి ఇదే అంశంపై జరిగిన వర్క్‌షాప్‌నకు హాజరైనట్లు యాంకర్ తెలిపింది. లా ఆఫ్ అట్రాక్షన్ విషయానికి వస్తే, నేను పెద్ద అభిమానిని, నేను ఈ చట్టాలను నమ్ముతాను అని యాంకర్ చెప్పింది. రీసెంట్ గా దీనికి సంబంధించిన వర్క్ షాప్ లో పాల్గొన్నాను అంటూ చెప్పుకొచ్చింది. ఆ తర్వాత శిఖర్ ధావన్ మాట్లాడుతూ మీరు నన్ను కూడా ఆకర్షించారు? అంటూ బాంబ్ పేల్చాడు.ఆ సమయంలో యాంకర్ మాట్లాడుతూ, ఈ ఇంటర్వ్యూ 100 శాతం ఆకర్షిస్తుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. దీంతో పాటు భారత మాజీ దిగ్గజం సచిన్ టెండూల్కర్ నుంచి తాను నేర్చుకున్న విషయాలను శిఖర్ ధావన్ చెబుతూ.. సచిన్ టెండూల్కర్ అంకితభావం, ఆటపై ఉన్న ప్రేమ అభినందనీయం, ఆయన నుంచి నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నాను అంటూ తెలిపాడు. కాగా, శిఖర్ ధావన్ ఇంటర్వ్యూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. ఇంతకు ముందు, శిఖర్ ధావన్ సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ వంటి జట్లలో భాగంగా ఉన్నాడు. ఇప్పటికే కసరత్తులు మొదలుపెట్టిన ధావన్.. ఐపీఎల్ 2024లో సత్తా చాటేందుకు సిద్ధమయ్యాడు.

# 2025 హెచ్1బీ వీసాలపై కొత్త నిబంధనలు




**న్యూఢిల్లీ :** హెచ్1బీ వీసాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జరుగుతున్న మోసాలను అరికట్టేందుకు అగ్రరాజ్యం నడుం బిగించింది. ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. 2025 ఆర్థిక సంవత్సరానికి గాను జారీ చేసే వీసాల ఎంపిక ప్రక్రియకు కొత్త నిబంధనలను ప్రకటించింది. ఇకపై ఒక వ్యక్తి.. ఎన్ని దరఖాస్తులు చేసుకున్నా.. ఒకే అప్లికేషన్ గా పరిగణించనున్నారు. రిజిస్ట్రేషన్ల సంఖ్యతో సంబంధం లేకుండా.. దరఖాస్తులు చేసుకున్నవారందరికీ సమానంగా అవకాశాలను కల్పించేందుకు కేంద్రీకృత-ఎంపిక ప్రక్రియ నిర్ణయం తీసుకున్నట్లు అమెరికా పౌరసత్వ, వలస సేవల విభాగం తెలిపింది. ఈ నిబంధనలను 2025 ఆర్థిక సంవత్సరానికి మొదదలయ్యే వీసాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అమలు చేయను న్నారు. ప్రతి లబ్ధిదారు.. సరైన పాస్ పోర్టు వివరాలు, ప్రయాణ పత్రాలను తప్పనిసరిగా సమ ర్పించాలి. తప్పుడు సమాచారం ఇస్తే.. ఆ పిటిషన్లను రిజెక్ట్ చేయడం లేదా డిస్మిస్ చేసే అధికారం ఉంటుంది. అలాగే పాస్ పోర్టు, ఇతర గుర్తింపు వివరాల ఆధారంగా దరఖాస్తుదారుడి రిజిస్ట్రేషన్ ను పరిగణలోకి తీసుకుంటారు. 2025 హెచ్1బీ వీసాల కోసం మొదటి రిజిస్ట్రేషన్ ప్రక్రియ మార్చి 6 నుంచి మొదలై మార్చి 22 వరకూ జరుగుతుంది. ఈ వ్యవధిలో పిటిషనర్లు, సంస్థలు.. రిజిస్ట్రేషన్, దరఖాస్తు ఫీజు చెల్లింపుల కోసం తప్పనిసరిగా ఆన్ లైన్ అకౌంట్ ను వాడాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 28వ తేదీ నుంచి కంపెనీలు.. వినియోగదారులు అకౌంట్లను తెరుచుకునేందుకు అనుమతివ్వనున్నాయి. ఫామ్ ఐ-129, నాన్ క్యాప్ హెచ్ 1 బీ పిటిషన్ల కోసం ఫామ్ ఐ-907 పత్రాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాల్సి ఉంటుందని వెల్లడించింది.

# అప్రమత్తంగా లేకపోతే అంతే..

**విమాన టిక్కెట్ల కొనుగోలులో పెరుగుతున్న మోసాలు**

**విమానయానం అందరికీ అందుబాటులోకి వచ్చిన దగ్గర్నుంచి విమాన టిక్కెట్ కుంభకోణాలు పెరుగుతున్నాయి**




సోషల్ మీడియా, నకిలీ వెబ్‌సైట్లను ఆసరాగా చేసుకుని.. మోసగాళ్లు నమ్మశక్యం కాని రీతిలో తక్కువ ధరలకే ఎయిర్‌లైన్ టిక్కెట్లను అమ్మకానికి పెడుతున్నారు. దీన్నిచూసి అమాయకులు ఇట్టే ఆకర్షితులై నిండా మునుగుతున్నారు. దీంతో ఈ రకమైన మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, లేకపోతే నష్టం తప్పదని అటు పోలీసులు, ఇటు విమానయాన సంస్థలు ప్రయాణీకుల్ని హెచ్చరిస్తున్నాయి.రాజేశ్ హైదరాబాద్ నుంచి ముంబై వెళ్లాలనుకుంటున్నాడు. విమాన టిక్కెట్ల కోసం ఆన్‌లైన్‌లో వెతుకుతుండగా, తక్కువ ధరకే కనిపించాయి. ఎయిర్‌లైన్ అధికారిక వెబ్‌సైట్, పైగా పేరొందిన ట్రావెల్ ఏజెన్సీయేకదా అని ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే బ్యాంక్ ద్వారా నగదు బదిలీ చేసి టిక్కెట్ బుక్ చేసుకున్నాడు. తీరా బయలుదేరి విమానాశ్రయానికి వెళ్తే అక్కడ మోసపోయానని గుర్తించాడు. సెలవులు రావడంతో మహేశ్ కూడా కుటుంబంతో కలిసి టూర్ ప్లాన్ చేశాడు. అందరికీ టిక్కెట్లు బుక్ చేసుకుని లగేజీలతో వెళ్తే అసలు సంగతి తెలిసి లబోదిబోమన్నాడు. ఇది కేవలం రాజేశ్, మహేశ్‌లకేకాదు.. ఈమధ్య కాలంలో ఎందరికో ఎదురవుతున్న చేదు ఘటనలు. ప్రస్తుతం ఎయిర్‌లైన్ టిక్కెట్ డీల్స్ సర్వసాధారణమైపోయాయి. ఇందుకు తగ్గట్టే ఇటీవలికాలంలో విమాన టిక్కెట్ మోసాలూ తరచూ వినిపిస్తున్నాయి. నకిలీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా వేదికగా అక్రమాలకు తెగబడుతున్నారు. తక్కువ ధరకే ఆయా పర్యాటక ప్రాంతాలకు లేదా నగరాలకు ప్రయాణించవచ్చని నమ్మిస్తూ అమాయకులకు స్కామర్లు టోకరా వేస్తున్నారు. ఆఫర్ల మాయలోపడి వారు చెప్పినట్టే తక్షణ చెల్లింపులు చేసి చివరకు చేతులు కాల్చుకుంటున్నారు.ఎయిర్‌లైన్ కంపెనీలు.. ప్రత్యేక క్యాంపెయిన్లలో భాగంగా లేదా పండుగలు, సెలవుల సందర్భంగా టిక్కెట్లపై డిస్కౌంట్లను ఆఫర్ చేస్తుంటాయన్న విషయం తెలిసిందే. సరిగ్గా మోసగాళ్లకు ఇదే లాభిస్తున్నది. వీటిని అడ్డం పెట్టుకునే అమాయక ప్రయాణీకులను మోసం చేస్తున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెప్తున్నాయి.

**ఇదీ.. సంగతి**

చూడ్డానికి విమానయాన సంస్థల అధికారిక వెబ్‌సైట్లలాగే కనిపించే నకిలీ వెబ్‌సైట్లు, అచ్చం అలాగే ఉండే ప్రముఖ ట్రావెల్ ఏజెన్సీల నెట్‌వర్క్‌లను, ఏజెంట్లను ఆసరాగా చేసుకుని స్కామర్లు ఈ మోసాలకు పాల్పడుతున్నారు. తక్కువ ధరలకు టిక్కెట్లను పెట్టి వాటి కోసం వచ్చిన కస్టమర్లకు వెంటనే పేమెంట్ చేయాల్సిందిగా సూచిస్తున్నారు. ఆఫర్ ఎక్కడో మిస్సవుతుందోనన్న కంగారులో బ్యాంక్ బదిలీ, వర్చువల్ కరెన్సీలు లేదా నగదుతో ప్రయాణీకులు కొనేస్తున్నారు.

**ఇలా గమనించండి..**

టిక్కెట్ ధర బాగా తక్కువగా ఉంటే అనుమానించాలి.

అలాగే విమాన సర్వీసు ఒకటి, రెండ్రోజుల్లో బయలుదేరుతున్నదంటూ ఆఫర్లు పెట్టినా అప్రమత్తం కావాల్సిందే. సదరు వెబ్‌సైట్‌లో సమాచారం అరకొరగా ఉన్నా అక్కడి నుంచి వెనక్కి తగ్గడం ఉత్తమం అని సైబర్ క్రైమ్ నిపుణులు సూచిస్తున్నారు.

# పేటీఎంపై ఆర్‌బిఐ ఆంక్షలు

## ఫిబ్రవరి 29 తరవాత సర్వీసులకు బ్రేక్




**హైదరాబాద్:** పేటీఎంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆంక్షలు విధించింది. ఫిబ్రవరి 29వ తేదీ తర్వాత పేటీఎం సర్వీసులకు బ్రేక్ వేసింది. ఆర్బీఐ కొత్తగా తీసుకొచ్చిన నిబంధనలు, ఆంక్షలతో.. పేటీఎం యాప్ లో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్, పేటీఎం వ్యాలెట్ సేవలు 2024, ఫిబ్రవరి 29వ తేదీ తర్వాత పని చేయవు. మిగతా లావాదేవీలు అన్నీ యధావిధిగా కొనసాగుతాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పష్టం చేసింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త ఆంక్షలు విధించింది. బుధవారం(జనవరి 31) విడుదల చేసిన ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది.

పేటీఎం పేమెంట్స్ బ్యాంక్, వాలెట్, ఫాస్ట్ ట్యాగ్ వంటి ప్రీపెయిడ్ ఆప్షన్లనుంచి డిపాజిట్లు, క్రెడిట్ లావాదేవీలు, టాప్ అప్స్ కు అనుమతి లేదని ఆర్బీఐ తెలిపింది. ఆర్‌బీఐ సిస్టమ్ ఆడిట్ నివేదిక, ఎక్స్‌టర్నల్‌ఆడిటర్ కాంప్లయన్స్ వాలిడేషన్ రిపోర్ట్ ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సెంట్రల్ బ్యాంక్ తెలిపింది.

## రజినీకాంత్ 'లాల్ సలామ్' సినిమాకు ఎదురుదెబ్బ..

# ఆ దేశాల్లో బ్యాన్..?

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెట్టిన విషయం తెలిసిందే. వీటిలో ఒకటి లాల్‌సలామ్. రజినీ కూతురు ఐశ్వర్య ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుంది. విష్ణువిశాల్, విక్రాంత్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇక ఈ సినిమా ఫిబ్రవరి 09 న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో మేకర్స్ బ్యాక్ టు బ్యాక్ ప్రమోషన్లతో సినిమాపై హైప్‌ను అమాంతం పెంచేస్తున్నారు. అయితే అంతా ఒకే అనుకుంటున్న సమయంలో లాల్ సలామ్ సినిమాకు ఒక బిగ్ షాక్ తగిలింది. ఈ సినిమా ఓవర్సీస్‌లో గ్రాండ్‌గా విడుదల అవుతున్న విషయం తెలిసిందే.. అయితే తాజాగా కువైట్, ఖతార్ వంటి అరబ్ దేశాల్లో ఈ సినిమా బ్యాన్ చేసినట్లు సమాచారం. మతపరమైన అంశాలు ఈ సినిమాలో ఉండడంతో మూవీని బ్యాన్ చేసినట్లు తెలుస్తుంది. అయితే ఇందులో ఎంతవరకు నిజం అన్నది క్లారిటీ లేదు. ఇక రీసెంట్‌గా ఫైటర్ సినిమా కూడా గల్ఫ్‌లో బ్యాన్ చేశారు. దాని వల్ల ఫైటర్‌కు కొంత మేర నష్టం అయితే వాటిల్లింది. లైకా ప్రొడక్షన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో విష్ణు విశాల్, విక్రాంత్, సెంథిల్, జీవిత, తంబి రామయ్య, అనంతిక సనీల్‌కుమార్, వివేక్ ప్రసన్న, మరియు తంగదురై



ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు.



## 'అంబాజీపేట

# మ్యారేజి బ్యాండు'

## కలెక్షన్స్.. ఎంతంటే?

కలర్‌ఫొటో ఫేం సుహాస్ నటించిన తాజా చిత్రం అంబాజీపేట మ్యారేజి బ్యాండు దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఫిబ్రవరి 02న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. మొదటిరోజు ఈ సినిమా డీసెంట్ కలెక్షన్స్ తీసుకురాగా రెండో రోజు పరుగులు పెడుతుంది. ఈ సినిమా ఫస్ట్ డే వరల్డ్ వైడ్‌గా రూ.2.28 కోట్ల వసూళ్లను రాబట్టిన విషయం తెలిసిందే. అయితే రెండో రోజు కూడా ఈ చిత్రానికి కలెక్షన్స్ పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రెండో రోజు రూ. 2.5 కోట్లు వసూళ్లు రాబట్టినట్లు సమాచారం. మొత్తంగా ఈ చిత్రం రెండు రోజుల్లో రూ.5 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఇక ఈ రోజు వీకెండ్ కావడంతో అంబాజీపేట మ్యారేజి బ్యాండు కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉంది. సుహాస్ హెయిర్ సెలూన్ నడిపిస్తూ.. మరోవైపు మ్యారేజి బ్యాండు టీంలో కలిసి పనిచేస్తూ.. శివానీతో లవ్‌లో పడే యువకుడిగా కనిపించాడు. ఈ మూవీలో పుష్ప ఫేం జగదీశ్ ప్రతాప్ బండారి, గోపరాజు రమణ కీలక పాత్రల్లో నటించారు. గీతా ఆర్ట్స్ 2, మహాయణ మోషన్



పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా తెరకెక్కించాయి.

## నేను బతికే ఉన్నా..

### కేన్సర్‌తో చనిపోలేదంటూ ట్విస్ట్ ఇచ్చిన పూనం!

వివాదాలకు కేరాఫ్‌గా ఉండే బాలీవుడ్ నటి పూనమ్ పాండే మరోమారు అభిమానులను షాక్‌కు గురిచేసింది. తన నకిలీ డెత్ స్టంట్ ప్రదర్శించి అందరూ నాలుక కరుచుకునేలా చేసింది. తాను చనిపోయినట్లు వ్యక్తిగత సిబ్బందితో శుక్రవారం ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టించారు పూనమ్. తీరా శనివారం ఉదయం పూనమ్ పాండే మళ్లీ ఇన్‌స్టా వేదికగా ప్రత్యక్షమైంది. తాను ఎక్కడికీ పోలేదని, బతికే ఉన్నానంటూ వీడియోలో మాట్లాడుతున్న పూనమ్‌ను చూస్తూ అందరూ నోరెళ్లబెట్టారు. ఇప్పుడు వారంతా ఆమె తీరుపై మండిపడుతున్నారు. పబ్లిసిటీ కోసం ఆమె చేసిన మరో స్టంట్ అంటూ తిట్టిపోస్తున్నారు. అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సర్వైకల్ క్యాన్సర్ నానా టికీ ప్రమాదకరంగా మారు తున్నదని, దానిపై అవగాహన కల్పిం చేందుకే చనిపోయినట్లు పోస్ట్ పెట్టించానని వెల్లడించింది పూనమ్. అయితే, స్వలాభం కోసం తాను చనిపోయినట్లు పోస్టు పెట్టిస్తే అది క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించినట్లు ఎలా అవుతుందంటూ సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం ఉదయం పూనమ్ తాజా ఇన్‌స్టా పోస్టు ఇలా ఉంది.. 'మీ అందరితో ఒక ముఖ్యమైన విషయం పంచుకోవాలనుకుం టున్నా. నేను ఎక్కడికీ వెళ్లలేదు. బతికే ఉన్నా. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో బాధపడుతున్న నేను ప్రాణాలు కోల్పోలేదు. కానీ, ఈ వ్యాధి ఇప్పటికే వేలాది మంది మహిళల ప్రాణాలు హరించింది. ఇది ఇతర క్యాన్సర్ల మాదిరిగా ప్రమాదకరం కాదు. దీన్ని నివారించడం సాధ్యమే. హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవడమో లేదా వ్యాధిని ముందస్తుగా గుర్తించడమో అవసరం. ఈ వ్యాధితో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు చాలా దారులున్నాయి. అందరికీ అవగాహన కల్పిద్దాం. నిశబ్దంగా ప్రాణాలను హరిస్తున్న ఈ డిసీజ్ గురించి తీవ్రస్థాయిలో చర్చ జరగాలన్న ఉద్దేశంతోనే నా మరణ వార్తను వ్యాపింపజేశాను. ఈ వార్త అందరినీ ఇబ్బంది పెడుతుందని తెలుసు. అందుకు నన్ను



క్షమించండి' అని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దీన్ని చూసిన పలువురు నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వస్తున్నది. ఏదైనా మంచిని చెప్పాలంటే మంచిగా చెప్పాలి కానీ, ఇలా ప్రజల భావోద్వేగాలతో ఆడుకోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

# మలయాళ మెగాస్టార్ మరో ప్రయోగం..

## బ్లాక్ అండ్ వైట్‌లో 'భ్రమయుగం'

ఇటీవల 'కాథల్: ది కోర్' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ఈ సినిమాలో 'గే' పాత్రలో నటించి విమర్శకులను సైతం మెప్పించారు. ఇక ఈ సినిమా అనంతరం మరో విభిన్న కథతో ముందుకు రాబోతున్నాడు. మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'భ్రమయుగం' రాహుల్ సదాశివన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల



చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాలిడ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ సినిమా బ్లాక్ అండ్ వైట్ థీమ్‌లో రానుంది. అంటే ఒక్క సన్నివేశం కూడా కలర్‌లో ఉండదు. థియేటర్స్‌లో బ్లాక్ అండ్ వైట్ థీమ్‌లోనే విడుదల చేయడానికి చిత్రబృందం ప్లాన్ చేస్తు ంది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారిక ప్రకటించారు. ఇక ఈ చిత్రం ఫిబ్రవరి 15న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకురానుంది.


# దళపతి విజయ్ చివరి సినిమా ఇదేనా..?



కోలీవుడ్ స్టార్ హీరో ఇళయ దళపతి విజయ్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రీసెంట్‌గా 'తమిళ వెట్రి కళగం' అంటూ పార్టీ పేరు కూడా అనౌన్స్ చేశాడు. అయితే ఈ పార్టీ 2024 ఎన్నికలలో పోటీ చేయబోవడం లేదని అలాగే ఏ పార్టీకి మద్దతు ఇవ్వట్లేదని విజయ్ తెలిపాడు. జనరల్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మీటింగ్ కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఇక తన చివరి సినిమా కూడా దళపతి 69 అని చెప్పాడు. ఆ తర్వాత పూర్తిగా రాజకీయాలపైనే దృష్టి పెడుతున్నట్లు చెప్పి ఫ్యాన్స్‌కు బిగ్ షాక్ ఇచ్చాడు. అయితే అలా అనౌన్స్ చేశాడో లేదో విజయ్ తర్వాత ఆ ప్లేస్‌ను ఎవరు భర్తీ చేస్తారంటూ అభిమానులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు విజయ్ సినిమాలు మానేయడం తమిళ సినిమా బిజినెస్‌కు బాగా దెబ్బపడుతు ందని.. ఆయన ఫ్లాప్ సినిమాలు సైతం ఇక్కడ మంచి బిజినెస్‌ను చేస్తాయని మాట్లాడుకుంటున్నారు. ఇదిలావుండగా విజయ్ చివరి సినిమా దళపతి 69పై అందరిలోనూ క్యూరియాసిటీ ఏర్పడింది. మరీ ముఖ్యంగా టాలీవుడ్ ఆడియెన్స్ కూడా మాట్లాడుకుంటున్నారు. ఎందుకుంటే విజయ్ లాస్ట్ సినిమాను ప్రొడ్యూస్ చేస్తుంది మన తెలుగు నిర్మాత డి.వి.వి దానయ్య. ప్రస్తుతం విజయ్ వెంకట్ ప్రభు దర్శకత్వంలో 'గోట్' సినిమా చేస్తున్నాడు. ఇది పూర్తి కాగానే.. దానయ్య సినిమా సెట్స్ పైకి వెళ్లనుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ క్రేజీ రూమర్ సోషల్ మీడియాను ఊపేస్తుంది. అదేంటంటే విజయ్ లాస్ట్ సినిమా టాలీవుడ్ రీమేక్ అని జోరుగా ప్రచారం సాగుతుంది. అది కూడా బాలయ్య బాబు నటించిన భగవంత్ కేసరి సినిమా అని నిన్నటి నుంచి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. భగవంత్ కేసరి లైన్ విజయ్‌కు బాగా నచ్చిందని.. అయితే కేవలం ఈ సినిమా కోర్ పాయింట్‌ను మాత్రమే మేకర్స్ తీసుకోబోతున్నారని, దానితో కొత్త కథను రెడీ చేస్తారని తెలుస్తుంది. అయితే ఇందులో ఎలాంటి నిజం లేదని, విజయ్ చివరి సినిమా పొలిటికల్ సబ్జెక్ట్‌తో కంప్లీట్ ఫ్రెష్ స్టోరీ అని కూడా టాక్ వినిపిస్తుంది. మరి ఈ రెండిట్లో ఏది నిజమో తెలియాలంటే మరి కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# మహేష్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..

## ఓటీటీలోకి రాబోతున్న 'గుంటూరు కారం'




ప్రిన్స్ మహేష్ బాబు , మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ 'గుంటూరు కారం' . అతడు, ఖలేజా సినిమాల తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా రావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ఈ సినిమా సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. మొదటిరోజే ఈ సినిమాకు కొంచెం మిక్స్‌డ్ టాక్ రావడంలో కలెక్షన్ల మీద ప్రభావం పడుతుందని ట్రేడ్ వర్గాలు భావించాయి. కానీ ఆ అంచనాలను తలకిందులు చేస్తూ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోయింది. ఇప్పటివరకు ఏకంగా రూ.250 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ ఫ్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఈ సినిమా ఫిబ్రవరి 9 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ తెలుపుతూ.. రౌడీ రమణని 70 ఎంఎంలో చూశారు. ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ లో చూడడానికి సిద్ధమవ్వండి. గుంటూరు కారం సినిమా తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఫిబ్రవరి 9 నుంచి స్ట్రీమింగ్‌కు రానుంది అంటూ మేకర్స్ వెల్లడించారు.

ఈ సినిమా కథ విషయానికి వస్తే.. సత్యం (జయరామ్), వసుంధర (రమ్యకృష్ణ)ల కొడుకు రమణ (మహేశ్‌బాబు). సత్యం ఓ హత్య కేసులో జైలుకి వెళ్తాడు. వసుంధర ఐదేళ్ళ కొడుకు రమణని వదిలేసి రెండో పెళ్లి చెసుకుంటుంది. రమణ గుంటూరులో తన మేనత్త బుజ్జి (ఈశ్వరిరావు) దగ్గర పెరుగుతాడు. పాతికేళ్ళు గడుస్తాయి. వసుంధర రాజకీయాల్లో కీలక నేతగా ఎదిగి మంత్రి అవుతుంది. వసుంధర తండ్రి వైరా వెంకటస్వామి (ప్రకాశ్‌రాజ్). వసుంధరకి పుట్టిన రెండో కొడుకుని వారసుడిగా రాజకీయాల్లోకి తీసుకొచ్చే ప్రయత్నంలో ఉంటాడు. తన ప్రయత్నానికి వసుంధర మొదటి కొడుకు రమణ భవిష్యత్ లో అడ్డురావచ్చని భావించిన వెంకటస్వామి వసుంధరతో రమణ అన్నీ రకాలుగా తెగతెంపులు చేసుకునే విధంగా అగ్రిమెంట్ రెడీ చేసి,
దానిపై రమణతో సంతకం పెట్టించుకునే బాధ్యత లాయర్ ఫణి మురళీ శర్మ)కి అప్పగిస్తాడు. మరి రమణ ఆ అగ్రిమెంట్‌పై సంతకం పెట్టాడా? అసలు కన్నకొడుకుని వసుంధర ఎందుకు దూరం పెట్టింది? రమణకి తన తల్లిపై వున్న ప్రేమ ఎలాంటిది ? అసలు ఈ కథలో విలన్ ఎవరు ? ఇవన్నీ తెరపై చూడాలి.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com